

వివరాలు లోపలి పేజీల్లో...

## సార్వత్రిక సమ్మెతో కేంద్రం దిగిరావాలి

నేడు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక సంఘాల మద్దతు


# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

బుధవారం 09, జూలై 2025 16 పేజీలు


# భద్రాచలం ఈఓపై.. కబ్జాకోర్లు దాడి



ఈఓని ఆస్పత్రిలో పరామర్శిస్తున్న ఎమ్మెల్యే తెల్లం

## దేవాలయ భూముల్ని కాపాడే యత్నంలో ఘర్షణ

**భద్రాచలం, ప్రభాతవార్త :** సీతారామచంద్రమూర్తి ఆస్తుల్ని కాపాడే ప్రయత్నంలో భద్రాచల దేవస్థాన ఈఓ రమాదేవి దాడికి గురయ్యారు. మంగళవారం సాయంత్రం ఎటపాక మండలం పురుషోత్తపట్నంలో ఈ దుర్ఘటన జరిగింది. కబ్జాకోర్లు కొందరు ఆమెపై దౌర్జన్యానికి పాల్పడగా స్పృహ కోల్పోయారు. హుటాహుటిన అక్కడున్న సిబ్బంది ఈఓని భద్రాచలంలోని కిమ్స్ ప్రయివేట్ వైద్యశాలకు తరలించగా వైద్యులు చికిత్సఅందిస్తున్నారు. జరిగిన సంఘటనను గురించి తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ కిమ్స్ వైద్యశాలకు చేరుకుని కార్య నిర్వహణాధి కారి రమాదేవిని పరామర్శించి వైద్యులతో ఈఓ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఈ సంఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేటట్లు ఉన్నతాధికారులతో మాట్లాడుతానని తెలియజేశారు. దేవుడి భూముల్ని కాపాడటానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్న మహిళా అధికారి పట్ల ఇలాంటి అనాగరిక పవర్తన పట్ల భక్తజనమంతా ముక్తకంఠంతో నిరసన వ్యక్తం చేస్తున్నది.



దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ దిగ్భ్రాంతి

**అసలేం జరిగింది**

ఆంధ్రప్రదేశ్ లోని ఎటపాక మండలం పురుషోత్తపట్నంలో ఈ సంఘటన జరిగిందని ఇందాకే చెప్పుకున్నాం. రాష్ట్రవిభజనకు ముందు ఈ ప్రాంతం ఖమ్మం జిల్లాలో ఉండేది. తదనంతరం ఇది ఎపిలో కలిసింది. ఈ గ్రామ పరిధిలో శ్రీసీతారామచంద్రమూర్తి ఆలయానికి చెందిన 889.50 ఎకరాల భూమి ఉన్నది. కాగా ఇందులో చాలాకాలంగా అనేకమంది దురాక్రమణలకు పాల్పడి అక్రమంగా నిర్మాణాలు సయితం సాగించడం మితిమీరిపోగా.,రాష్ట్రీయ



16 లో..

- స్పృహతప్పిన మహిళా అధికారి
- హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు
- పురుషోత్తపట్నంలో తీవ్ర ఉద్రిక్తత
- హైకోర్టు ఆదేశాలు బుట్టదాఖలు
- ఆంధ్రా ప్రభుత్వం తక్షణం స్పందించాలని భక్తుల డిమాండ్

# అవినీతి సామ్రాజ్యానికి అతనొక్కడే సామ్రాట్



2వ పేజీలో...

- గిర్దావార్ ధృవీకరణ అవసరమే లేదు
- తన వాటాలో ఎవ్వడికీ పైసా దక్కనీయడు
- చట్టాలకు నిప్పెడుతుంటే సమాచారం కలెక్టర్‌కి చేరలేదా
- యదేచ్ఛగా పేట్రేగిపోతుంటే యంత్రాంగం కళ్లుమూసుకుందా
- చేతులు కాలాక ఆకులు పట్టుకుంటున్నారు
- ఏజన్సీ నిబంధనలకు తూట్లుపొవద్దంటూ సూచనలట
- ఇప్పటిదాకా సాగిన బరితెగింపుకి శిక్షలుండవా మరి
- ఉద్యోగం ఆయనకొక లెక్కే కాదట
- రాజకీయాల్లో చేరి అందరి సంగతులూ చూస్తారట

**పినపాక నియోజకవర్గం/ప్రభాతవార్త**

అవినీతి సామ్రాజ్యానికి అతనొక్కడే రారాజు. తనకింది అధికారినెవరినీ దరిదాపుల్లోకి రానీయలేదట. ఏజన్సీ చట్టాలను పెట్రోల్తో తగలేసి గిరిజనేతర వ్యక్తుల మధ్యన బరితెగించి పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇచ్చేసిన వ్యవహారాన్ని ఒక్కసారి పరిశీలిస్తే ఈ విషయం అవగతమవుతుంది. నిజానికి ఈ ప్రొసీజర్లో గిర్దావార్ ది ప్రాధమిక బాధ్యత. షెడ్యూల్డ్ ఏరియాలో గిరిజనేతర వ్యక్తుల మధ్యన వారసత్వ భూయాజమాన్య హక్కులు కల్పించే సందర్భంలో ఈ అధికారి సర్టిఫికేషన్ చాలా ప్రధానం. ఎవరైతే తమకు మ్యుటేషన్ చేయమని దరఖాస్తు పెడుతున్నారో, ఆయా వ్యక్తుల మధ్యన నిజంగా రక్త సంబంధం ఉందా లేదా అనే అంశాన్ని ర్యాటిఫై

## నేటి నుండి ప్రారంభమయ్యే మెగా ఆధార్ క్యాంపును సద్వినియోగం పరుచుకోవాలి

మెగా ఆధార్ క్యాంప్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి :జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




16వ పేజీలో...

# అవినీతి సామ్రాజ్యానికి అతనొక్కడే సామ్రాట్

**(మొదటి పేజీ తరువాయి..)**

చేసేది ఆర్ఐ నే. "ఆ" తహశీల్దార్ సాగించిన అవినీతి కాండలో ఇక్కడి రెవెన్యూ ఇన్స్పెక్టర్‌కీ వాటా ఉందని అందుకనే ఇప్పటిదాకా అందరూ అనుకున్నారు. కానీ సార్..తనకెవ్వరితో పనిలేదని అన్ని ధృవీకరణలూ (అసలు ఆర్ఓఆర్ ప్రొసీడింగ్స్ ఉండి ఉంటే) తానే రాసేసుకుని పైసా వాటా ఎవ్వరికీ దక్కనీయకుండా ఇంచక్కా ఇంటికి జారేసుకున్నట్లు తెలిసింది. "రామ..రామా.. తనకీ పాపంలో ఏవిధమైన భాగం లేదని, అసలు తానెక్కడా సర్టిఫై చేయలేదని" ఆ అధికారి ఇప్పుడు మొత్తుకుంటున్నారట. అంటే పాపపు సొమ్ములన్నీ సార్‌కే సొంతమయ్యాయనే అనుకుంటున్నారంతా.

### చట్టాలకు నిప్పెడుతుంటే కలెక్టర్ ఏం చేస్తున్నట్లు

నిజానికి ఒక తహశీల్దార్ యాజమాన్య హక్కుల మార్పిడి చేస్తూ, మ్యుటేషన్ ప్రక్రియ పూర్తి చేస్తున్న సందర్భంలో ఆర్ఓఆర్ ప్రొసీడింగ్, ఆపై అడిషనల్ కలెక్టర్ లేదా జిల్లా కలెక్టర్ స్థాయి ఉన్నతాధికారుల అప్రూవల్ అనేది ఓ సాంప్రదాయంగా వస్తున్నది. ఇది అధికారిక నిబంధన కూడా. ఇదివరకు శ్యాంప్రసాద్ పాల్వంచ ఆర్‌డిఓ గా పనిచేస్తున్న కాలంలో., జిల్లాలోని తహశీల్దార్ ఒకరు "రెవెన్యూ కస్టోడియన్‌గా ఉన్న భూమినుంచి ఓ ఐదెకరాలను ఒకరికి పట్టాచేసిపారేశారు". రాత్రి 8గంటల సమయంలో అంతా సర్దుమణిగిన తర్వాత తహశీల్దార్ ఈ పనిచేయగా, ఆ వెంటనే ప్రభాతవార్త శ్యాంప్రసాద్‌కి ఫోన్‌ద్వారా ఈవిషయాన్ని తెలియజేయడం జరిగింది. ఆయన ముందుగా ఏమన్నారో తెలుసా.," ఓ సెంటు భూమిని పట్టాగా ఇవ్వడానికి ఆర్‌డిఓని అయినా తనకే అధికారం లేదని., అలాంటిది ఈ తహశీల్దార్ ఎవరండీ ఏకంగా ఐదెకరాల పట్టా ఇచ్చి పారేయడానికి" అంటూ అదే రాత్రి ఆ పట్టాని రద్దు చేస్తూ ఆదేశాలిచ్చారు. ఈ పాత విషయాన్ని ఎందుకు చెబుతున్నామంటే., మ్యుటేషన్ల విషయంలో లేదా కొత్త పట్టాల జారీ అంశంలో తహశీల్దార్‌కుండే అధికారాలు పరిమితమే. ఇలాటి వాటికి సంబంధించి ప్రతీ ప్రొసీడింగ్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళాలి., వారి అప్రూవల్ తీసుకోవాలి. మరి ఈ ప్రొసీజర్ ఎందుకు ఫాలో కాలేదు. విచ్చలవిడిగా బరితెగించి పట్టాలిచ్చేస్తుంటే, దొంగ వారసత్వాలు సాగిస్తుంటే విషయాలు తెలిసి కూడా జిల్లాకలెక్టర్ స్థాయి అధికారులు మౌనంగా ఎందుకున్నారో అంతుచిక్కని ప్రశ్న.

### అంతా ఐపోయాక యంత్రాంగం అప్రమత్తం

ఈరోజొక తాజా వార్త బయటికొచ్చింది. జిల్లాలోని సమస్త ఏజన్సీ మండలాల్లో ఆయా తహశీల్దార్లు ఆర్ఓఆర్‌ల విషయంలో తొందరపడి తప్పులు చేస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని ఉన్నతాధికారులు అత్యవసర మౌఖిక ఆదేశాలిచ్చినట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. ప్రభాతవార్త వెల్లడిస్తున్న వరుస కథనాల నేపధ్యంలో ఐఎఎస్ స్థాయిలో ప్రకంపనలు పుట్టినట్లు రెవెన్యూ వర్గాలు గుసగుసలాడుతున్నాయి. దీంతో ఆస్థాయిలో అప్రమత్తమై ఏజన్సీ మండలాల్లో ఏవిధమైన వారసత్వాలూ ముట్టుకోరాదని తీవ్రంగా హెచ్చరించినట్లు తెలిసింది. పార్టేషన్ మాడ్యూల్‌ని భూభారతి ఎలాగూ బ్యాన్ చేసింది. సరే బానే ఉంది. ఇప్పటికైనా నిద్రలేచినందుకు సంతోషం. మరి ఈరోజుదాకా సాగిన అవినీతిపై చర్యలుండవా. చూసీ చూడనట్లు వదిలేస్తారా. ఇక్కడ అవినీతి ప్రశ్న ఒక్కటే కాదు.,"ఆ" తహశీల్దార్ వ్యవస్థలకే అప్రదిష్ట తెచ్చారు. ఉన్నతాధికారులకే సవాల్ విసిరి యదేచ్ఛగా చట్టాలను అతిక్రమించారు. అందువల్ల అంతా తెలిసి నిశ్శబ్దంగా ఉంటే సమర్ధత లేదనే విమర్శలొస్తాయి. అందువల్ల లోతుగా విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోకపోతే ఇది మరింత లోకువై ఇలాంటివి ఇకపైనా కొనసాగే పరిస్థితులు ఏర్పడటం ఖాయం.

### ఉద్యోగం నాకోలెక్కా రాజకీయాల్లో చేరతా

అధికారాన్ని అడ్డుపెట్టుకుని కోట్లకు పడగలెత్తినప్పుడు ఆ ధైర్యమే వేరప్పా. ఉద్యోగం ఉంటే ఎంత.. లేకుంటే ఎంతనే తెగింపు వచ్చేసింది. ఏం చేసుకుంటారో చేసుకోండనే తెంపరితనమూ దానివెంటే ఉంది. కాబట్టి అన్నింటికీ సిద్ధపడతారు. ఉద్యోగం ఉన్నా ఒకటే ఊడినా ఒకటే. డబ్బు దండిగా ఉంటే రాజకీయాల్లో చేరొచ్చు. ఎంఎల్ఎ టికెట్ పట్టొచ్చు. జాతకం బావుంటే మంత్రిపదవీ దక్కొచ్చు. ఏమో.,ఎవరి అదృష్టం ఎలా ఉందో. కాకూడదని ఎవరైనా అనగలరా. సంపాదించింది సమృద్ధిగా ఉందిగా.

# ప్రభుత్వ మెడికల్ కాలేజ్, ప్రభుత్వ ఆసుపత్రి అధికారుల బదిలీలు

**ఖమ్మం జూలై 8, ప్రభాత వార్త:**

ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్, జనరల్ ఆసుపత్రి అధికారులను బదిలీ చేస్తూ మంగళవారం ప్రభుత్వ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేశారు. వారి స్థానంలో ఖమ్మం మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ గా డాక్టర్ టి శంకర్ ను, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఏం. నరేందర్ ను నియమించారు. ప్రస్తుతం మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ గా పనిచేస్తున్న డాక్టర్ రాజేశ్వరరావు హెచ్డి మైక్రో బయాలజీ, జీజీహెచ్ సూపరింటెండెంట్ గా పని చేస్తున్న డాక్టర్ కిరణ్ కుమార్ హెచ్ ఓ డి ఆర్థోపెడిక్ డిపార్ట్మెంటు కు బదిలీ అయ్యారు. ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్, జనరల్ ఆసుపత్రి అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేశారు.

# యూరియా కోసం భారులు తీరిన రైతులు

*దుగ్గొండి, జులై 8, ప్రభాతవార్త*



యూరియా కోసం రైతులు తెల్లవారు జాము నుండే బారులు తీరారు. మండలంలోని తిమ్మంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంకు యూరియా రావడంతో వేకువ జామునే బారులు తీరి మరోపక్క చెప్పులను క్యూలో పెట్టారు. ఎన్నడు లేని విధంగా మహిళా రైతులు యూరియా కోసం సొసైటిలో ముందు భారులు తీరి క్యూలో నిలబడ్డారు. దీనికి తోడు రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక పెట్టిన పెట్టుబడులు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నా పాలకులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి 444 యూరియా బస్తాలు వచ్చాయన్నారు. రైతులకు యూరియా బస్తా కావాలంటే ఆధార్ కార్డు నెంబర్‌తో ఇస్తున్నారన్నారు. రైతులకు యూరియాతో ఇబ్బంది కలుగకుండా అందుబాటులో వచ్చే విధంగా పాలకులు కృషి చేయాలన్నారు. రైతులు పాలడుగుల చంద్రమౌళి, బొంత రాజేందర్, రమేష్, కొలిపాక సాంబయ్య, సాంబరెడ్డి, నర్సయ్య, నల్లగొండ శ్రీనివాస్, దొనపాటి జనార్ధన్‌రెడ్డి, బీరం ప్రభాకర్‌రెడ్డి, ఎలకంటి అమిన్‌బాబు, ఎలకంటి కుమారస్వామి, కొలిపాక రమేష్, కందకట్ల మదన్మోహన్, పద్మ, రమ, కొలిపాక నర్మద, రడం సరిత, కొప్పుల సునిత, రమాదేవి, పాలడుగుల స్వప్న, సొడారపు స్వప్న, వనమ్మ, కొలిపాక వరలక్ష్మి, ఆడెపు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా ఇంటింటి ఫీవర్‌సర్వే చేపట్టాలి

**- వైద్యులు అందుబాటులో ఉండాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జిల్లాలో ప్రణాళికాబద్ధంగా ఇంటింటి ఫీవర్ సర్వే చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. మంగళవారం నుండి ప్రారంభమైన ఫీవర్ సర్వే ను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ముందుగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ వందరోజుల టీబీ ముక్తా భారత్ క్యాంపెయిన్‌లో భాగంగా టీబీ బారినపడిన వారిని, అలాగే వ్యాధిలక్షణాలు ఉన్న వారిని ఎలా గుర్తిస్తున్నారని, యాక్షన్ ప్లాన్ ఎలా చేశారని, సరిపడా మెడిసన్‌లు అందుబాటులో ఉన్నాయా, ల్యాబ్‌లో నిరార్ధణ పరీక్ష కు కావలిసిన పరికరాలు ఉన్నాయా అని మెడికల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆశ వర్కర్‌లతో మాట్లాడి ఫీవర్ సర్వేపైన పలుసూచనలు ఇచ్చారు. టిబి ముక్తా



భారత్ అభియాన్‌లో భాగంగా క్యాంపులను నిర్వహించి టిబి బారిన పడిన వారిని అలాగే, వ్యాధిలక్షణాలు ఉన్న వారిని గుర్తించాలన్నారు. ప్రభావిత వ్యాధి గ్రస్తులను గుర్తించి పరీక్షలు చేయించాలన్నారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా వైద్యులు అప్రమత్తంగా ఉండాలని, నిరంతరం రోగులకు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం 13వ వార్డులో జరుగుతున్న ఫీవర్ సర్వేను కలెక్టర్ పరిశీలించి జ్వరం, దగ్గు, ఒంటి నొప్పులవంటి లక్షణాలు ఉన్నవారిని గుర్తించి అవసరమైన పరీక్షలు, వైద్య సేవలు అందించాలన్నారు. ఇప్పటి వరకు ఎన్ని కేసులని గుర్తించారని అడిగి తెలుసుకున్నారు. ఇంటింటి ఫీవర్‌సర్వేను అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని మెడికల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మలేరియా, డెంగ్యూ తదితర సీజనల్ వ్యాధులు ప్రబలకుండ ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. హెల్త్, మున్సిపల్, పంచాయతీశాఖ అధికారులతో మున్సిపాలిటీలలో, గ్రామాలలో సమన్వయంగా పనిచేసి దోమలు వ్యాప్తి చెందకుండా డ్రై డే, యాంటీ లార్వాల్ స్ప్రే ప్రక్రియను ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. మంగళవారం జనగామ పట్టణానికి సంబందించి మెడికల్ అధికారులు 953ఇళ్ల ల్లో ఫీవర్ సర్వే చేయగ 11మంది జ్వరం బారిన పడినట్లు గుర్తించారన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అధికారి శ్రీతేజ, సూపరవైజర్ రమేష్, ఇతర మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# భయాన్ని వీడి ఆత్మస్థయిర్యాన్ని పెంచుకోవాలి

**-గురుకుల విద్యార్థులతో జిల్లా కలెక్టర్ సత్యశారద**



*చెన్నారావుపేట, జులై 8, ప్రభాతవార్త*

పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు భయాన్ని వీడి ఆత్మస్థయిర్యాన్ని పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల విద్యార్థినిలకు స్పూర్తి అనే కార్యక్రమంపై అవగాహన సదస్సు మంగళవారం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాలే ప్రధాన మెట్టు అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవడం ఎంతో మంచిదన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఎంతో ప్రతిభా వంతులు అన్నారు. అలాగే ఉపాధ్యాయులు సైతం నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. అనంతరం గురుకుల పాఠశాల ప్రాంతాలు పరిశీలించి మొక్కలు నాటారు. డీఆర్‌డీవో కౌసల్యదేవి, డీఈవో జ్ఞానేశ్వర్, జిల్లా బ్యాంకు అధికారి రాజు, గురుకులం ప్రిన్సిపాల్ జయశ్రీ పాల్గొన్నారు.

# సర్వే ప్రక్రియ రెవెన్యూ వ్యవస్థకు వెన్నెముక

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

సర్వే ప్రక్రియ రెవెన్యూ వ్యవస్థకు వెన్నుముకని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గనుల వృత్తి శిక్షణా కేంద్రంలో నిర్వహిస్తున్న లైసెన్స్డ్ సర్వేయర్ల శిక్షణా కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో కలెక్టర్ మాట్లాడి, శిక్షణా కార్యక్రమం తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..సర్వే విషయంలో సంపూర్ణ అవగాహన అవసరమని, భూ సమస్యల పరిష్కారానికి సర్వే చాలా కీలకమని వివరించారు. సర్వేలో సరిగ్గా మరియు శాస్త్రీయంగా సర్వే చేసి భూమి హద్దులు నిర్ణయించాల్సి ఉంటుందని, అందువల్ల శిక్షణా కార్యక్రమంలో సమగ్రమైన అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. భూ కొలతలు, బౌండరీలు నిర్దేశించడం, భూ వివాదాలు నివారించడంలో సమగ్రమైన సర్వే కీలకమని తెలిపారు. సర్వేలో ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహనతో శిక్షణ పొందుతూ, భవిష్యత్తులో పటిష్ఠమైన సర్వే నిర్వహణకు మీరు ఆధారంగా నిలవాలన్నారు.

## ఘనంగా ఎల్లమ్మ తల్లి బోనాలు

చిట్యాల, జూలై 8 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ఎల్లమ్మ తల్లి దేవాలయంలో రామ్ నగర్ కాలనీకి చెందిన ప్రజలు ఎల్లమ్మ తల్లి బోనాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇంటిల్లిపాది బోనాలతో కదిలారు. డప్పు చప్పుళ్ళకు అనుగుణంగా శివసత్తులు కదం తొక్కారు. ఆలయంలోని ఎల్లమ్మ తల్లికి, కంఠ మహారాజుకు నైవేద్యాలను సమర్పించి, మొక్కులు చెల్లించారు. గ్రామం పాడిపంటలతో, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని తల్లిని వేడుకున్నారు. అనంతరం వనభోజనాలతో తాటివనం పండగ వాతావరణాన్ని అంతరించింది. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు ,పిల్లలు పాల్గొన్నారు.

## కాళేశ్వర ఆలయాల్లో వనమహోత్సవం

కాళేశ్వరం, జూలై 8, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం లో గల శ్రీ కాళేశ్వరముక్తీశ్వర స్వామి దేవస్థానం మరియు వాటి అనుబంధ ఆలయాల్లో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి మంగళవారం మొక్కలు నాటారు. శ్రీ ఆది ముక్తేశ్వర స్వామి దేవాలయం వద్ద మామిడి మొక్కలు నాటినట్లు ఆలయ ఈవో ఎస్. మహేష్ తెలిపారు. కార్యక్రమంలో వారితోపాటు కాళేశ్వర ఆలయ సూపరిండెంట్ బుర్రి శ్రీనివాస్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మంద జనార్దన్ పరామర్శ

మహాముత్తారం, జూలై 8, ప్రభాతవార్త

గత కొన్ని రోజులుగా మహా ముత్తారం మండలం పోలారం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన ముసయ్య, తాళ్లపల్లి పోచ మల్లయ్య, మంద సమ్మయ్య కుటుంబాలను ప్రజా సేవకుడు, ఆర్ఎంపి వైద్యులు మంద జనార్ధన్ మంగళవారం పరామర్శించారు. బాధిత కుటుంబాలకు 25 కిలోల బియ్యం బ్యాగులను అందజేసినట్లు వారు తెలిపారు.

## వ్యక్తికి 14రోజుల రిమాండ్ విధింపు

### కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి

కాళేశ్వరం, జూలై 8, ప్రభాతవార్త

మంచిర్యాల జిల్లా.కోటపల్లి మండలం దేవులవాడకు గ్రామానికి చెందిన మంచినీళ్ల శ్రీనివాస్ అనే వ్యక్తిని కోర్టకు సకాలంలో హాజరు కాకపోవడంతో కాళేశ్వరం పోలీసులు అరెస్ట్ చేసి భూపాలపల్లి జడ్జి ముందు ప్రవేశ పెట్టగా జడ్జి అతనికి 14 రోజులు రిమాండ్ విధించినట్లు కాళేశ్వరం ఎస్సై జి తమాషారెడ్డి మంగళవారం తెలిపారు కావున సంబంధిత కేసులలో కోర్టుకు సకాలంలో హాజరు కావాలని. హాజరు కానీ యెడల చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై తమాషారెడ్డి హెచ్చరించారు.

## వైభవంగామహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం

ప్రభాతవార్త ఏటూరు నాగారం :

స్థానిక సాయిబాబా దేవాలయంలో తొలి ఏకాదశి పర్వదిన శుభ సందర్భంగా మరియు శ్రీ సత్యసాయి బాబా వారి శతజయంతి వేడుకలో భాగంగా, శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, శివం హైదరాబాద్ వారి వేద పండితుల బృంధం వారిచే 97వ మహా న్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం ఆదివారం వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి మహాదేవు డైనటువంటి మహేశ్వరునికి అశేష జనవాహిని నడుము ఏకాదశ రుద్రాభిషేకం అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు . అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగాఆలయానికి భక్తజనం పోటెత్తారు అనంతరం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా దేవాలయ కమిటీ ఛైర్మన్ పెండ్యాల ప్రభాకర్, భాను ప్రకాష్ శర్మ ,బిక్షపతి, వరలక్ష్మి ్మ మేడం, సతీష్, మైనర్ బాబు, లక్ష్మి ్మ నరసింహా రావు, , గంజి రమేష్, జి బాలయ్య, భాస్కర్ రావు, స్థానిక పాత్రికేయులు, శివం హైదరాబాద్ సంస్థ పెద్దలు, శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బాధ్యులు, ఉమా మహేశ్వర రావు, డా రవీందర్ గుప్త, మల్లారెడ్డి ,రాజి రెడ్డి, సాయి భార్గవ, బిక్షపతి, మహిళలు, సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు

# వ్యాధుల పట్ల ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలి

### పీహెచ్ సీ వైద్యాధికారిణి డాక్టర్ మోనిక

### దామరకుంట బాలికల హాస్టల్లో ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షలు

కాటారం, జూలై 8, ప్రభాతవార్త



కాటారం మండలంలో గల సబ్ సెంటర్ దామెర కుంట పరిధిలో టీఎస్ డబ్ల్యూఆర్ ఈఎస్ బాలికల హాస్టల్లో స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ ఎం. మోనిక ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంను నిర్వహించారు. పిల్లలందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. వ్యాధుల పట్ల ఆరోగ్యం పట్ల అవగాహన నిర్వహించారు. వ్యక్తిగత పరి శుభ్రత గురించి మరియు పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడమైనదన్నారు. హ్యాండ్ వాషింగ్ గురించి, భోజనానికి ముందు తర్వాత హ్యాండ్ వాష్ ఎలా చేసుకోవాలో ప్రత్యక్షంగా నేర్పించినట్లు తెలిపారు. వంటశాలను తనిఖీ చేసి వంటశాల పరిశుభ్రత గురించి తెలియజేశారు. శానిటేషన్ పరిశీలించారు. పిల్లలకు ఎప్పుడు వేడి ఆహారాన్ని ఇవ్వాలని, వండిన పాత్రలపై ఎల్లప్పుడూ మూతలు ఉంచాలన్నారు. త్రాగడానికి శుభ్రమైనటువంటి త్రాగే నీటిని ఇవ్వాలని, త్రాగే నీటి పైన వాడుకునే నీటి పైన ఎల్లప్పుడూ మూతలు ఉంచాలన్నారు. దోమలు పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాలని వారికి తెలియజేశారు. ఉచిత వైద్య శిబిరంలో కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ఎం మోనిక, ఎంఎల్ హెచ్ పి డాక్టర్ గీత, ఆరోగ్య విస్తరణ అధికారి ఏ స్వామి, హెల్త్ సూపర్వైజర్ సరళ, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, హెల్త్ అసిస్టెంట్ విజయలక్ష్మి ్మ, ఆశా కార్యకర్తలు, హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి ఒక్క రోజు సమ్మెను జయప్రదం చేయండి..!

### కార్మిక వర్గానికి ,తెలంగాణ ప్రజా ఫ్రంట్(టీపీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ పిలుపు

కాటారం, జూలై 8, ప్రభాతవార్త



నేటి ఒక్క రోజు సమ్మెను జయప్రదం చేయాలనీ తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా కిరణ్ మాట్లాడుతూ..నేడు అనగా జూలై 9న దేశవ్యాప్తంగా చేపట్టబోయే సార్వత్రిక ఒక్కరోజు సమ్మెను కార్మిక, కర్షక వర్గం జయప్రదం చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ కోరుతున్నట్లు తెలిపారు. మోడీ ప్రభుత్వం "ఆత్మ నిర్భర్ భారత్" లో భాగంగా 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి కార్మికుల న్యాయమైన చట్టాలకు తూట్లు పొడిచారని అన్నారు. దీనికి నిరసనగా జులై 9, 2025.న కార్మిక లోకం ఒక్కరోజు మెరుపు సమ్మెకు పిలుపునివ్వడం మంచి పరిణామం అని అన్నారు. దీనికి తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కమిటీ సంఘీభావం తెలుపుతూ తమ శ్రేణులను ఆ సమ్మెలో పాల్గొనాలని, పిలుపునిస్తున్నట్లు తెలిపారు. అయితే ఒక్కరోజు సమ్మెలకు ఇప్పటికైనా ముగింపు పలకాలని ఈ సమ్మెలు "సుదీర్ఘ సమ్మెల"కు మార్గం కావాలని స్పష్టం చేస్తున్నామన్నారు.దేశవ్యాప్తంగా గల అశేష సంఘటిత అసంఘటిత రంగ కార్మికుల న్యాయమైన కోర్కెల సాధనకు ఈ సమ్మె నిలబడాలన్నారు. తద్వారా పెట్టుబడిదారీ వ్యవస్థకు నేడు చేపట్టబోయే సమ్మె "శాశ్వత ముప్పుగా" నిలిచేలా కార్మిక సంఘాలు మార్గ నిర్దేశం చేయాలని కోరుతున్నామన్నారు. అప్పుడు మాత్రమే కార్మిక వర్గానికి, కార్మిక చట్టాలకు బలం చేకూరుతుందని , కార్మిక రాజ్య స్థాపన వైపు అడుగులు వేసిన వాళ్ళం అవుతామని తెలంగాణ ప్రజా ఫ్రంట్ భావిస్తున్నదన్నారు. కావున అన్ని వర్గాల కార్మికులు, కర్షకులు సమ్మెలో భాగస్వాములు కావాలని కిరణ్ పిలుపునిచ్చారు.

## కాళేశ్వరంలో భక్తులకు ఉచిత ప్రసాద వితరణ

కాళేశ్వరం, జూలై 8, ప్రభాతవార్త

దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరంలో ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు భక్తులకు ఉచిత ప్రసాద వితరణ జరపనున్నట్లు కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయ కార్యనిర్వాహన అధికారి ఎస్. మహేష్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. కావున దర్శనం అనంతరం భక్తులు స్వామివారి తీర్థ ప్రసాదములను స్వీకరించవలసిందిగా కోరారు.



## వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కలిగి ఉండాలి

### మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి

కాటారం, జూలై 8, ప్రభాతవార్త



వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కలిగి ఉండాలని మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి అన్నారు. మంగళవారం యంపీడీవో కార్యాలయంలో రాబోయే రోజులలో వర్షాల వలన వరదలు వస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, పైప్ లైన్ లీకజీలు అరికట్టుట, వాటర్ ట్యాంక్ లు క్లీనింగ్ చేపించుట, గేట్ వాల్వ్ లు రిపేర్ చేపించుట తదితర అంశాలపై చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎ. నాగరాజు, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ రాజశేఖర్, మెడికల్ ఆఫీసర్ మోనిక, ఇరిగేషన్ , హౌసింగ్ మరియు పిఆర్ ఏఈలు , పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తా

### కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జాటోత్ రాం సింగ్కాంప్లెక్స్

మహాముత్తారం, జూలై 8, ప్రభాతవార్త



మహాముత్తారం పాఠశాలల సముదాయ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా జాటోత్ రామ్ సింగ్ బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతమైన మహాముత్తారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, కాంప్లెక్స్ పరిధి పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నం చేస్తానని, అలాగే మధ్యలో బడి మానివేసిన యువతి, యువకులకు విద్యానందించేందుకు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో స్టడీ సెంటర్ మంజూరి అయ్యిందని, తద్వారా మండలంలోని యువతీ, యువకులు పదవ తరగతి ఇంటర్ పరీక్షలు ఒకే సంవత్సరంలో ఉత్తీర్ణత సాధిస్తారని, ఈవిద్య విధానం ద్వారా గతంలో పదవ తరగతి ఫెయిల్ అయిన వారు మళ్లీ పదవ తరగతి ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా సాధించిన విద్యార్హత రెగ్యులర్ చదువులకు సమానంగా అర్హత కలిగి ఉంటుందని అన్నారు. మహాముత్తారం ఓపెన్ స్కూల్ సొసైటీ స్టడీ సెంటర్ నుండి పరీక్ష రాయగోరు వారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాముతారని దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన అన్నారు. ఎస్సీ,ఎస్టీలకు, దివ్యాంగులకు ఫీజు రాయితీ ఉంటుందని అన్నారు.

# నేలకొరిగిన విద్య దాత

### - శోకసంద్రంలో కుటుంబ సభ్యులు, నేత్రాలయానికి నేత్రాలు దానం...

### - పార్థివ దేహం మెడికల్ కాలేజీకి అప్పగింత

### - భవిష్యత్ తరానికి దిక్సూచిగా బ్రహ్మారెడ్డి

**బూర్గంపహాడ్/సారపాక, జూలై 9 ,ప్రభాతవార్త:**



గత 39 సంవత్సరాల నుండి ఏజెన్సీ ప్రాంతమైన సారపాక గ్రామంలో ప్రగతి విద్యాలయాన్ని నెలకొల్పి ఎందరో పేద విద్యార్థులను తీర్చిదిద్ది ఉన్నత స్థాయికి ఎదిగేలా విద్య బోధన అందించి వేలమంది విద్యార్థి జీవితాలలో వెలుగును నింపిన ఆశ కిరణం రాష్ట్ర ప్రైవేటు పాఠశాలల అసోసియేట్ అధ్యక్షులు, మాజీ జిల్లా అధ్యక్షులు ప్రగతి విద్యానికేతన్ చైర్మన్ స్వానికొమ్ము బ్రహ్మారెడ్డి అనారోగ్యంతో మృతి తీరని లోటు అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. దివికేగిన విద్య కుసుమం తమ మధ్య లేదని మాట చెవిన పడిన తీరు ప్రత్యక్షంగా కళ్ళ ముందు పార్థివ దేహాన్ని చూసి విద్యార్థి లోకం మరొకపక్క స్నేహితులు పలు ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు కన్నీరు పెట్టుకున్నారు. బ్రతికి ఉన్నన్ని రోజులు విద్యార్థుల భవిష్యత్తు కోసం అహర్నిశలు పనిచేసే వారి జీవితాలలో వెలుగును నింపిన విద్య ప్రదాతగా మిగిలాడని చనిపోయిన వెంటనే భవిష్యత్ తరాల కోసం తాను ఒక దిక్సూచిగా ఉండాలని సంకల్పంతో తన రెండు కళ్ళు నేత్రాలయానికి దానం ఇచ్చి పార్థివ దేహాన్ని మెడికల్ కాలేజీకి అందజేయడం గొప్ప త్యాగంగా భావించవచ్చని అలాంటి ఆలోచన ఉన్న వ్యక్తి తమ మధ్య లేకపోవడం జీర్ణించుకోలేకపోతున్నామని తోటి స్నేహితులు కన్నీరు పెట్టుకుంటున్నారు. మంగళవారం ఆయన పార్థివ దేహాన్ని ప్రగతి విద్యాలయంలో ఉంచగా ఆయన పార్థివ దేహాన్ని చూడటానికి ప్రజాప్రతినిధులు , చుట్టుపక్క గ్రామాల ప్రజలు తో పాటు విద్యార్థులు, స్నేహితులు, పలు విద్యాసంస్థల యజమానులు, ఎందరో ఉపాధ్యాయులు, బంధువులు వీక్షించారు. పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, ఆయన పార్థివ దేహానికి ఘనంగా నివాళులర్పించి పూలమాలవేసి ఆత్మ శాంతి చేకూరాలని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని పలికారు.

**ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ తరపున ప్రగాఢ సానుభూతి**

రాష్ట్ర ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ ప్రతినిధులు ,జిల్లా ప్రైవేటు పాఠశాల తరపున భద్రాచలం డివిజన్ అసోసియేషన్ బాధ్యులు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన మరణం అసోసియేషన్ కు తీరని లోటని పలువురు ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ ప్రతినిధులు అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రైవేటు పాఠశాలల ఎన్నికల కమిషన్ చైర్మన్ నారాయణరెడ్డి, ప్రైవేటు పాఠశాలల రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రమేష్, జిల్లా ప్రైవేటు పాఠశాలల అధ్యక్షులు బండి లక్ష్మణ్, వెంకటేశ్వర్‌రావు,భద్రాచలం డివిజన్ ప్రైవేటు పాఠశాలల అధ్యక్ష కార్యదర్శులు పలివేల రవికుమార్, శ్రీధర్ రెడ్డి,కేశవ్, బిఎన్ఆర్ ,కిషోర్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



# కార్య నిర్వహణ అధికారిపై భౌతిక దాడి ఖండన

**భద్రాచలంక్రైమ్, ప్రభాతవార్త:**

మంగళవారం కొంతమంది ఆక్రమ దారులు, అరాచకవాదులును ఆసరాగా చేసుకుని రామాలయ కార్య నిర్వహణ అధికారి రమాదేవిపై చేసిన భౌతిక దాడి హేయమైన చర్యని, పిరికి పందలు చేసే ఆటవిక చర్యలు అని వీటిని ఎట్టి పరిస్థితిలో కూడా ఉద్యోగుల పక్షాన ఉపేక్షించేది లేదని, ఎవరైతే ఈ దాడికి పాల్పడ్డారో వారిని తక్షణమే కఠినంగా శిక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని, శిక్షించే విధంగా తెలంగాణ ప్రభుత్వం కూడా ఆ ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకోవాల్సిన బాధ్యత తెలంగాణ ప్రభుత్వం పై ఉన్నదని, అదేవిధంగా ఉద్యోగస్తుల్ని తమ విధులు నిర్వహిస్తున్న క్రమంలో, రామాలయ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడే క్రమంలో అధికారులపై ఉద్యోగులపై అనేకమార్లు ఇటువంటి దాడులు జరుగుతున్న అటు ప్రభుత్వం గానీ ఇటు అధికారులు కానీ ఏ విధమైన చర్యలు తీసుకోకపోవడం చాలా శోచనీయమని, ఇది ఇలాగే పునరావృతం అయితే భవిష్యత్తులో ఉద్యోగుల పక్షాన పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని తెలియజేస్తూ... ఉద్యోగస్తుల్ని వారి విధులకు ఆటంకం కలిగించే ఏ ఒక్కరినైనా ఉపేక్షించకుండా వారిపై తక్షణం కఠినచర్య తీసుకోవాలని, ఇటువంటి చర్యను పిరికిపంద చర్యగా అభివర్ణిస్తూ దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టీఎన్జీవోస్ ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు, సెక్రెటరీ గగ్గూరి బాలకృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు.





# భారత రాజ్యాంగానికి పెను ప్రమాదం...

### - కారం పుల్లయ్య, బొల్లోజు వేణు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

నేడు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 10 విధానానికి వ్యతిరేకంగా జీవో నెంబర్ 282 రద్దు చేయాలని కోరుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్న సిపిఎం సిపిఐ మండల కార్యదర్శులు కారం పుల్లయ్య, బొల్లోజు వేణు మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా చట్టాలు తీసుకువస్తున్నారని దీనివల్ల భారత ప్రజానీకానికి అపార నష్టం జరుగుతుందని అయినా పట్టించుకోకుండా కార్పొరేటర్లకు లాభం చేకూర్చే విధంగా నిర్ణయాలు చేసి కార్మికుల్ని మళ్ళీ కట్టు బానిసలు చేసే విధంగా చేస్తున్నారని వారు అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్ని ప్రైవేటీకరణ చేస్తూ రిజర్వేషన్లుకు నష్టం చేకూరుస్తున్నారని వారు అన్నారు. బుధవారం జరగబోయే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ఎలమంచి రవికుమార్, మర్మం చంద్రయ్య, కొరసా చిలకమ్మ, ఎలమంచి వంశీకృష్ణ, జీలకర్ర పద్మ, ఎలమంచి శ్రీనుబాబు, బొల్లి సత్యనారాయణ, కొడాలి లోకేష్ బాబు,రమేష్, గోపాలకృష్ణ, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక లేబర్ కోడ్స్, రైతాంగ నల్ల చట్టాలు రద్దు చేయడమే లక్ష్యం

### - సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**




వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం వైయస్ భవన్ లో ఎలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తు సామాన్యుడిపై భారాలు మోపుతూ కార్పొరేటర్ సంస్థలకు రాయితీలు ఇస్తుందని ఆరోపించారు. నాలుగు లేబర్ కోడ్స్ రద్దు మరియు రైతాంగ నల్ల చట్టాలు రద్దు చేయించడమే తమ లక్ష్యం అని అన్నారు. అన్ని రకాల 27 వర్గాల ప్రజలకు నష్టం కలిగిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న సమ్మెను జయప్రదం చేయడం అంటే ఆ వర్గాలకు చెంపపెట్టు లాంటిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎలమంచి రవికుమార్, సిపిఎం సిపిఐ మండల కార్యదర్శులు కారం పుల్లయ్య,బుల్లోజు వేణు, మర్మం చంద్రయ్య కొరసా చిలకమ్మ,జీలకర్ర పద్మ,ఎలమంచి శ్రీనుబాబు తాటిపూడి రమేష్,కాక వెంకటేశ్వర్లు, బొల్లి సత్యనారాయణ, కొడాలి లోకేష్ బాబు,ఎండి బేగ్, చైతన్య, గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




# సాగునీటి కోసం రైతు ఉద్యమం చేపడతాం...

### - తాళి పేరు ప్రగల్లపల్లి ద్వారా రైతులకు సాగునీరు అందించాలి...

### - బిఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**



భద్రాచలం నియోజకవర్గం లోని సాగునీరు కోసం రైతు ఉద్యమాన్ని చేపడుతామని బిఆర్ఎస్ పార్టీ భద్రాచలం డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మానే రామకృష్ణ లు అన్నారు భద్రాచలం నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ చర్ల దుమ్ముగూడెం మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం దుమ్ముగూడెం మండల పరిధిలోని చిన్న బండి రేవు గ్రామం వద్ద మంగళవారం జరిగింది ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గం లోని రైతులకు సాగునీరు అందించే తాలిపేరు ప్రాజెక్టు పై ప్రజాప్రతినిధులు అధికారులు పట్టించుకోవట్లేదని తల్లి పేరు ఎడమ ప్రధాన కాలువకు పలుచోట్ల గండ్లు పడిన ఇంతవరకు పోర్చకపోవడం కాలువలోని పూడిక తీత పనులు చేపట్టకపోవడం వలన ఆయకట్టు రైతులకు సాగునీరు ప్రశ్నార్థకంగా మారిందని వారన్నారు అలాగే దుమ్ముగూడెం గోదావరి సమీపంలోని ప్రగళ్ళపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ అభివృద్ధి చేసి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వర్షాకాలం ప్రారంభమై రైతులు వారి నాట్లకు సిద్ధమవుతున్న తరుణంలో ఇంతవరకు తాలిపేరు ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీరు అందించకపోవడం దురదృష్టకరమని భవిష్యత్తులో చివరి ఆయకట్టు రైతాంగానికి సాగునీరు అందించడం ప్రశ్నార్థకంగా మారిందని ప్రజాప్రతినిధులు అధికారులు నిర్లక్ష్యంతో రైతులు ఆందోళన బాట పట్టడానికి సిద్ధంగా ఉన్నారని వారు హెచ్చరించారు ఈ నెల 11వ తేదీన టిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు జయచంద్ర తాతా మధు జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు ఆధ్వర్యంలో సాగునీటి సమస్యపై రైతాంగంతో కలిసి దుమ్ముగూడెం మండలంలో ఆందోళన ధర్నా చేపట్టనున్నట్లు వారు తెలిపారు భద్రాచలం నియోజకవర్గం లోని భద్రాచలం నుండి పేరూరు వరకు ప్రధాన రహదారి అధ్వాన్నంగా మారిందని రహదారిని ఈ ప్రభుత్వం పట్టించుకోవట్లేదని వారు తీయబడ్డారు తాళి పేరు కాలువ మరమ్మత్తుల కోసం రెండు పాయింట్ 75 కోట్ల నిధులు వచ్చాయని ఆ డబ్బులు ఎక్కడ ఖర్చు పెట్టారు ఎవరికీ తెలియని పరిస్థితి ఉందన్నారు రైతాంగ సమస్యలపై ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పోరాటాలు చేస్తుంటే ఈ ప్రభుత్వం అక్రమ కేసులను బనాయిస్తుందని వారన్నారు అలాగే ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిందని ఇంతవరకు ఇంతవరకు వాటి అమలుకు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం ప్రజలను మోసం చేయడమేనని వారు తీయబడ్డారు టిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో విద్య వైద్య రంగాలు ఎంతో అభివృద్ధి చెందాయని కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్య వైద్యం రంగాలు నీరువేరయమయ్యాయని అన్నారు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ముఖ్యమైన హోదాలో ఉన్న ఉమ్మడి జిల్లాకు ఒరిగిందేమీ లేదన్నారు భద్రాచలం నియోజకవర్గం లోని రైతాంగ సమస్యలపై ఆందోళన బాట చేపడుతామన్నారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కనితి రాముడు ఎండి జానీ పాషా సాగి శ్రీనివాసరాజు దొడ్డి తాతారావు దుమ్ముగూడెం చర్ల మండలాలకు చెందిన ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జడ్జిని కలిసిన డిఎంహెచ్ఓ



ఈ సమావేశంలో డాక్టర్ మధువరన్ (ప్రోగ్రామ్ ఆఫీసర్, ఎన్‌సీడీ), కిరణ్ కుమార్ (అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, కోర్టు), నరేష్, ఫైజ్ మొహియుద్దీన్ డిప్యూటీ డెమో పాల్గొన్నారు.

కొత్తగూడెం జూలై 8 ప్రభాతవార్త:

జిల్లా వైద్య ఆరోగ్య అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ఎస్. జయలక్ష్మి మంగళవారం జిల్లా న్యాయమూర్తి పాటిల్ వసంత్‌ను కలిశారు. సమావేశంలో జిల్లాలో కొనసాగుతున్న ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించి దీటీ బీటీతో సంభాషించారు. సమాజ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడానికి వ్యూహాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య సంరక్షణను బలోపేతం చేయడం మరియు ఆరోగ్య పథకాల ప్రయోజనాలు అట్టడుగు జనాభాకు చేరేలా చూడటంపై చర్చ కేంద్రీకృతమైంది. సమాజ ఆధారిత అమలు, అవగాహన కార్యక్రమాలకు శాఖ యొక్క విధానాన్ని డాక్టర్ జయలక్ష్మి వివరించారు.



చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# గురువుకు అండగా నిలిచిన శిష్యుడు

## - ఓనమాలు నేర్పిన మేడంకు అండగా గండికోట

కొత్తగూడెం టౌన్ జూలై 8 ప్రభాతవార్త:



ఆమె ఆరు పదులు దాటిన వృద్ధురాలు.. తనకంటూ ఎవరూ లేని స్థితిలో.. గుండె సంబంధిత సమస్యతో బతికీడుస్తున్న దైన్య స్థితి.. వృద్ధాప్య దశలో ఉన్నవారిని ఐన వారే కాదనుకునే నేటి ఆధునిక కర్కశ సమాజం.. ఇలాంటి పరిస్థితుల్లో.. చిన్నప్పుడు ఓనమాలు దిద్దించిన గురువుపట్ల తనకున్న గౌరవాన్ని చాటుకున్నాడు జర్నలిస్టు కిరణ్ కుమార్ గండికోట..

వివరాల్లోకి వెళితే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం రాంనగర్ నివాసి మొతడాకా రమాదేవి (65) ఓ ప్రైవేటు పాఠశాల టీచర్ గా పనిచేశారు. తన భర్తను కోల్పోయారు.. పిల్లలు కూడా లేరు.. తనకంటూ ఎవరూ లేని పరిస్థితుల్లో .. వృద్ధాప్య దశలో ఓ వైపు ఒంటరితనం వేధిస్తూ ఉంటే మరోవైపు గుండె సంబంధిత సమస్యతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. తల్లి తండ్రి తర్వాత స్థానంలో తనకు



ఓనమాలు దిద్దించిన గురువు రమాదేవి ఆరోగ్య విషమ పరిస్థితి గురించి తెలుసుకుని చలించి పోయిన కిరణ్ కుమార్.. ఆమెను పరామర్శించి, ఓదార్చి ధైర్యం చెప్పాడు. స్థానిక హృదయ క్లినిక్ గుండె స్పెషలిస్ట్ డాక్టర్ వద్దకు ఆమెను తీసుకువెళ్ళి, డాక్టర్ కు పరిస్థితిని వివరించారు. డాక్టర్ అరుణ్ కుమార్ క్షుణ్ణంగా పరిశీలించి.. గుండెకు సంబంధించిన అన్ని టెస్టులు చేశారు. ఆమె ఆరోగ్య పరిస్థితి బాగాలేదని, వెంటనే గుండెకు సంబంధించిన ఆపరేషన్ చేయవలసి ఉంటుందని తెలిపారు. డాక్టర్ రాసిచ్చిన మందులను నెల రోజులకు సరిపడా కిరణ్ అందజేశాడు. తనవంతు ఆర్థిక సాయంతో పాటు ప్రభుత్వ సహకారంతో ఆపరేషన్ చేయిస్తానని తన టీచర్ కు భరోసా ఇచ్చారు. చిన్నతనంలో ఓనమాలు దిద్దించిన గురువు పట్ల కిరణ్ కుమార్ చూపిస్తున్న గౌరవం ,ప్రేమ ఆదరాభిమానాలను చూసి డాక్టర్ అరుణ్ కుమార్ సైతం చలించి పోయారు. ఆమె గుండె శస్త్ర చికిత్స కు సంబంధించి ప్రముఖ కార్డియాలజిస్టులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. ఒక జర్నలిస్టుగా ఆర్థికంగా ఉన్నత స్థితిలో లేకపోయినా కిరణ్ కుమార్ ఆపదలో ఉన్నవారికి తనవంతు సాయం చేయడాన్ని తన ప్రవృత్తిగా చేసుకున్నాడు.. చిన్నతనంలో ఎప్పుడో తనకు ఓనమాలు నేర్పిన ఉపాధ్యాయురాలు పట్ల కిరణ్ కుమార్ గండికోట చూపిన ఔదార్యం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

# దేశవ్యాప్తంగా సేవాలాల్ జయంతిని అధికారికంగా ప్రకటించాలి

## - భూక్యా సీతారాం నాయక్

కొత్తగూడెం టౌన్ జూలై 8 ప్రభాతవార్త:



బంజారాల ఆరాధ్య దైవం, హిందూ ధర్మ గొప్పతనాన్ని బంజారా సామాజిక సముదాయానికి తెలియజేసిన మహానుభావుడు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని దేశవ్యాప్తంగా అధికారంగా నిర్వహించాలని కోరుతూ, భారతీయ జనతా పార్టీ మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్ కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి భూక్యా సీతారాం నాయక్ కరీంనగర్‌లోని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను బంజారా ముఖ్య నాయకులతో కలిసి మంగళవారం క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రకటించాలనే అంశం ఇప్పటికే కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పరిశీలనలో ఉన్నదని వివరించారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసి, త్వరితగతిన నిర్ణయం తీసుకునేలా సహకరించాలని బండి సంజయ్ ని కోరారు. ఈ విజ్ఞప్తిపై స్పందించిన బండి సంజయ్ త్వరలోనే అమిత్ షాతో ఈ అంశంపై చర్చించి బంజారా సోదరులకు శుభవార్త అందించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# నేడు దేశ వ్యాప్తంగా గ్రామీణ బ్యాంక్ ఉద్యోగుల సమ్మె..

## - అసోసియేషన్ పిలుపుతో ఒక్క రోజు సమ్మె..

కొత్తగూడెం, జూలై 8 ప్రభాతవార్త :

అలాంటి ప్రభుత్వ రంగ బ్యాంక్ లను మరియు సంస్థల ను ప్రైవేట్ పరం చెయ్యాలని చూస్తుంది. ఇప్పుడు వున్న భారత ప్రభుత్వం. ఈ మన గ్రామీణ బ్యాంక్ లను, మన అందరి ఐక్యత తో.., ముఖ్యంగా ఐర్బీ సారధ్యం లో 50.సంవత్సరాలు గా ప్రభుత్వం ఆదీనంలో వున్నాయి. గతం లో కూడా ఒకసారి ఇలా జరిగితే, ఐర్బీ ఇచ్చిన సంఘటిత సమ్మెల ద్వారా, మన గ్రామీణ బ్యాంక్ లను కాపాడుకొన్నాము. ప్రభుత్వ ఆదీనంలో వున్న మన గ్రామీణ బ్యాంక్ లను ప్రైవేట్ చెయ్యడానికి వ్యతిరేకంగా మన హక్కులను సాధించే ప్రక్రియలో బాగంగా జరిగే ఈ మన సమ్మె లో ప్రతి ఒక్కరూ పాల్గొందాము అని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అశోక్, మరియు ప్రెసిడెంట్ క్రాంతికుమార్ మక్కడ్ గోపరాజు కట్ల కోటయ్య , గౌతమ్ ,సంతోష్ , నరేష్ తెలిపారు.

# విధులకు హాజరుకండి

## - లక్ష్యసాధనలో సహకరించండి

### - ఏరియా జీఎం షాలేం రాజు



రుద్రంపూర్ జూలై 8 ప్రభాతవార్త:

బుధవారం నాడు తలపెటిన ఒక రోజు దేశ వ్యాప్త సమ్మెకు సంబందించి నిర్వహించిన సమీక్షలో బాగంగా కొత్తగూడెం ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి, కాంట్రాక్ట్ ఉద్యోగులకు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు గారు సమ్మెలో పాల్గొనద్దని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ.... కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో దేశవ్యాప్త సమ్మె జులై 9వ తేదీ నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మన సింగరేణిలో కూడా ఒకరోజు సమ్మెకు పిలుపినిచ్చిన నేపథ్యములో గమనించవలసిన విషయం ఏమిటంటే ఈ సమ్మె డిమాండ్లలో అత్యధికం సింగరేణి కార్మికులకు సంబంధించినవి కావు, సింగరేణి యాజమాన్యం తీర్చగలనవి కూడా కావు. సింగరేణి సంస్థ పరిధిలోని సమస్యలు ఏమైనా ఉంటే చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం కలదు. అటువంటి అప్పుడు మన కార్మికులు ఈ సమ్మెలో పాల్గొనవలసిన అవసరం లేదు. కాబట్టి ఆలోచించండి. వివిధ కారణాల వలన ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి మరియు ఓవర్ బర్డెన్ తొలగింపులో కొంత వెనకబడి ఉన్నాము. ఈ జులై, ఆగస్టు నెలలో వర్షాల ప్రభావం వల్ల ఓపెన్ కాస్ట్ మైన్ లలో బొగు ఉత్పత్తికి అంతరాయం కలుగుతుందన్న విషయం మీకు తెలిసిందే. ఈ సమయంలో లక్ష్యసాధనకు ప్రతిరోజు సాధించే ఉత్పత్తి ఎంతో తోడ్పడుతుంది. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరగడానికి బొగ్గు అవసరం కాబట్టి మన ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించుటలో కృషి చేస్తూ ఒకరోజు సమ్మెలో పాల్గొనకుండా విధులకు హాజరు కావాలని తెలియజేసారు.

# నేడు జరిగే సమ్మెలో అందరు పాల్గొనాలి..

రుద్రంపూర్, జులై 8 ప్రభాతవార్త:

జులై 9న దేశ వ్యాప్తంగా జరిగే సమ్మెలో భాగంగా సింగరేణి కార్మికులు సంపూర్ణంగా పాల్గొనాలని పీవీకే 5గనిలో ఐ ఎన్ టీ యు సి పిట్ సెక్రటరీ చిలక రాజయ్య అధ్యక్షతన అన్ని సంఘాల ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ ప్రీ షిఫ్ట్, ఫస్ట్ షిఫ్ట్, సెకండ్ షిఫ్టులో జరిగినది. ఐ ఎన్ టీ యు సి రజాక్, ఏ ఐ టీ యు సి మల్లికార్జున్, సి ఐ టీ యు విజయగిరి శ్రీనివాస్, టిబిజికెఎస్ గడప రాజయ్య తదితరులు కార్మికులను ఉద్దేశించి మాట్లాడినారు. వక్తలు మాట్లాడు కేంద్రం లోని బి జె పి మోడీ ప్రభుత్వం కార్మికులకు సంబదించిన 44 చట్టాలను 4కోడ్ లుగా మార్చాలని చూస్తున్నది. అదేవిదంగా నూతన బొగ్గు బావులను బహిరంగ వేలం ద్వారా కార్పొరేట్ పెట్టుబడిదారులకు కేటాయించుతున్నది. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలని ప్రవేట్ పరం చేస్తున్నది. ఇలాంటి కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జులై 9న జగే సమ్మెను జయప్రదం చేయాలనీ కార్మికులకు పిలుపునివ్వడం జరిగినది. ఈ యొక్క సమ్మెలో కార్మికులు పాల్గొనేటట్లు కృషి చేయాలనీ ఆయా యూనియన్ల నాయకులు యూనియన్ క్యాడర్ కు తగిన సూచనలు చేయడం జరిగినది. ఈ గేట్ మీటింగ్ హాజరైన



వారు ఐ ఎన్ టీ యు సి నుండి బుటిక రాజేశ్వర్ రావు, పోశం శ్రీను, సకినాల సమ్మయ్య, మల్లారపు కొమరయ్య, వై శంకర్, ఘన్ శ్యామ్, మోహన్, ఏ ఐ టీ యు సి నుండి జి వీరాస్వామి, కత్తెర్ల రాములు, హుమాయూన్, ఎస్ నాగేశ్వరావు, భూక్యా రమేష్, గంగారాం, అంకం రాజయ్య,సి ఐ టీ యు నుండి, విజయగిరి శ్రీనివాస్, టీ బి జి కె ఎస్ నుండి గడప రాజయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వాహనాలకు వేలం పాట

కొత్తగూడెం క్రైమ్ జూలై 8 ప్రభాతవార్త:

కొత్తగూడెం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ రకాల సారాయి కేసులలో పట్టుబడిన వాహనాలకు ఈ నెల 9వ తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఎస్సై భావ్య ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగూడెం ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి ఆదేశాల మేరకు ఈ వాహనాల వేలం పాట ఉంటుందని వేలం పాటలో పాల్గొనదలచిన వారు ఉదయం పదకొండు గంటల లోపు తమ పేర్లు నమోదు చేసుకోవాలని తప్పనిసరిగా ఆధార్ కార్డు కలిగి ఉండాలని చెప్పారు

## ప్రతి ఇంట మొక్కలు పెంచడం మానవ మనుగడకు శ్రీరామరక్ష

### - పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల

పాల్వంచ టౌన్ జూలై 8 ప్రభాతవార్త:

ప్రతి ఇంటిలో మొక్కలు పెంచడం మానవ మనుగడకు శ్రీరామరక్ష అని పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పాల్వంచ మండలం పరిధి కిన్నెరసాని లోని ఆశ్రమ పాఠశాలలో కొత్వాల తో పాటు జడ్పీ సీఈవో నాగలక్ష్మి మొక్కలు నాటి, వనమహోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... రైతులు ఆయిల్ ఫామ్, పండ్ల తోటల పెంపకానికి, ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిన్న,సన్న కారు రైతులకు ఉచితంగా మొక్కలు వేయించడం, ఎరువులు, మెయింటెనెన్స్ ఖర్చులు, కూడా ఉపాధి హామీ పథకం ద్వారా ఉన్నాయన్నారు. ఈ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల సూచించారు.



జడ్పీ సీఈవో నాగలక్ష్మి మాట్లాడుతూ.... పాల్వంచ మండలం లో వనమహోత్సవం ద్వారా 2025 సంవత్సరం 1,37,400 మొక్కలు నాటాలనే లక్ష్యంతో ఉన్నామని ఈ నెలలోనే ప్లాంటేషన్ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బరిపటి వాసుదేవరావు, ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, ఎం.పి.ఓ చెన్నకేశవులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, చింతా నాగరాజు, ఏపీవో పోరండ్ల రంగ, కార్యదర్శి శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ సుజాత, సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజల ఆరాధ్యుడు వై.ఎస్.ఆర్

### - రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

పాల్వంచ టౌన్, జూలై 8 ప్రభాతవార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గా అన్ని వర్గాల ప్రజల ఆరాధ్యుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. దివంగత ముఖ్యమంత్రి పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి సందర్భంగా పాల్వంచలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. పాల్వంచ బీసీఎం రోడ్డు లోని బస్టాండుకు ఎదురున గల వైయస్ విగ్రహానికి కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైయస్ జన్మదిన కేకును నాయకులు కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... వైయస్ ముఖ్యమంత్రిగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. రైతులకు ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ, పేద ప్రజల వైద్యానికి రెండు లక్షల ఆరోగ్యశ్రీ పథకం, 104,108 సేవలు పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఫీజు రియంబర్స్మెంట్, వంటి పథకాలు చేపట్టి పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని కొత్వాల అన్నారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా వైయస్ అడుగుజాడల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రజాసేవ చేయాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ



చైర్మన్ బరిపటి వాసుదేవరావు, మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ఆర్టిఐ మెంబర్ బాదర్ల జోషి కుమార్, ఎల్ డి ఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్, లేబర్ సెల్ చైర్మన్ సాధం రామకృష్ణ రావు, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్ఏ జలీల్, మహిపతి రామలింగం, కాల్వ భాస్కరరావు, కందుకూరి రాము, కాపర్తి వెంకటాచారి, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, బాబు నాయక్, అడ్వకేట్ తుమ్మల శివారెడ్డి, చింతా నాగరాజు, మస్నా శ్రీనివాస్, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, షేక్ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, వాసు మల్ల సుందర్రావు, దారా చిరంజీవి, మాలోత్ కోటి నాయక్, ధర్మసోత్ ఉపేందర్, ఒలపల్లి రాంబాబు, నరేందర్ రెడ్డి, గంధం నరసింహారావు, ఎస్ కే భాష, కటుకూరి శేఖర్, కొత్తపల్లి రవి, వాసు మల్ల సోమయ్య, వాసుమల్ల రవి, చెరుకుమిల్లి సూర్య కిరణ్, ఘడదేశి ప్రభాకర్, బండి నాగరాజు, బానోతు బాలాజీ, జనార్దన్ రెడ్డి, సదాశివ, భోగిని సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాకతీయ యూనివర్సిటీ స్నాతకోత్సవం

### - పాల్గొన్న పాలక మండలి సభ్యులు, త్రివేణి కృష్ణవేణి విద్యా సంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీశ్

లక్ష్మీదేవిపల్లి జూలై 8 ప్రభాతవార్త:



కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవం సోమవారం ఉదయం యూనివర్సిటీ లో ఘనంగా జరిగింది. ఈ స్నాతకోత్సవానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ హాజరయ్యారు. పి హెచ్ డి అవార్డులు పొందిన అభ్యర్థులకు డాక్టరేట్ పట్టాలు, వివిధ కోర్సుల్లో గోల్డ్ మెడల్స్ సాధించిన వారికి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ పాలక మండలి సభ్యులతో సమావేశం అయ్యారు. పాలక మండలి సభ్యులతో గవర్నర్ గ్రూప్ ఫోటో దిగారు. కాకతీయ యూనివర్సిటీ పాలక మండలి సభ్యులుగా ఉన్న కొత్తగూడెం లోని త్రివేణి కృష్ణవేణి విద్యా సంస్థల డైరెక్టర్, కృష్ణవేణి డిగ్రీ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గొల్లపూడి జగదీశ్ కూడా గవర్నర్ తో పాటు పాల్గొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విద్యా రంగంలో సుదీర్ఘ అనుభవం ఉన్న జగదీశ్ కాకతీయ యూనివర్సిటీ పాలక మండలి సభ్యులుగా ఉంటూ యూనివర్సిటీ కి అవసరమైన




సలహాలు, సూచనలు ఇవ్వడంలో పాలక మండలి సభ్యులతో పాలు పంచుకుంటున్నారు. సోమవారం నాటి పాలక మండలి సమావేశంలో గవర్నర్ తో పాల్గొనే అవకాశం రావడం పట్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా కు చెందిన పలువురు విద్యాభిమానులు గొల్లపూడి జగదీశ్ కి అభినందనలు తెలియజేశారు. విద్యా రంగంలో తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉండాలనే ఉద్దేశ్యంతోనే తన సలహా సూచనలు ఉంటాయని ఈ సందర్భంగా జగదీశ్ అన్నారు. ఈ స్నాతకోత్సవంలో కాకతీయ యూనివర్సిటీ వీసీ ఆచార్య కె. ప్రతాపరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా త్రివేణి కృష్ణవేణి విద్యా సంస్థల డైరెక్టర్లు మాచవరపు కోటేశ్వరరావు, గొల్లపూడి వీరేంద్ర చౌదరి, యార్లగడ్డ వెంకటేశ్వరరావు తదితరులు జగదీశ్ కి అభినందనలు తెలియజేశారు. మున్ముందు మరిన్నో ఉన్నత పదవులను అలంకరించి విద్యా రంగంలో తన సేవలను ఉపయోగించాలని ఆకాంక్షించారు.






## శ్రీ సాయి బాలాజీ మండల మహిళ సమాఖ్యలో మహిళా శక్తి సంబరాలు...

అన్నపురెడ్డిపల్లి జూలై 08(ప్రభాతవార్త):



అన్నపురెడ్డిపల్లి మండలం శ్రీ సాయి బాలాజీ మండల మహిళ సమాఖ్య కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలను మహిళలు జరుపుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళల సాధికారతను చాటేందుకు తలపెట్టిన సంబరాలు కార్యక్రమంను అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఎండి మీరాబీ సమక్షంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎం సీత ఆధ్వర్యంలో సెర్ప్ సిబ్బంది మంగళవారం నిర్వహించారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుండి సమాఖ్యలోని మహిళలు సాధించిన అభివృద్ధి ప్రగతిని వివరించారు. కొత్త స్వయం సహాయక సంఘాలు, విభిన్న ప్రతిభావంతుల సంఘాలు, కిశోర బాలికల సంఘాలు ఏర్పాటు ప్రణాళికలు చేపట్టాలని. 60 సంవత్సరాల దాటినీ మహిళలు వివరాలు సేకరించాలని. ఏపీఎం మీరాబీ అన్నారు. ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా మండల సమాఖ్య పరిధిలోని ఇరవై గ్రామ సమాఖ్యల్లో సంబరాల కార్యక్రమాలను బుధవారం నిర్వహిస్తామని సాధికారకంగా తెలియజేశారు. కార్యక్రమంలో మండల సమాఖ్య కార్యదర్శి ధర్మసోత్ పుష్ప, కోశాధికారి నాగరాణి ,కమ్యూనిటీ కోఆర్డినేటర్స్ రాయల జ్యోతి, ఎస్కే ఖ్రావణి, నిర్మల, గ్రామ సమైక్యల లీడర్లు ఎస్కే షమీనా, పాయం వెంకటమ్మ, ఎస్కే లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఉన్న ఎస్టీలకు మరో 100 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే జారె

### - లబ్దిదారుల పేర్లను పరిశీలిస్తున్న అధికారులు

### - గెజిటెడ్ అధికారులతో వెరిఫికేషన్

### - ఎంపీడీవో అశోక్

చంద్రుగొండ ప్రభాతవార్త :



అశ్వరావుపేట నియోజకవర్గంలోనే చంద్రుగొండ పై ఎమ్మెల్యే జారె ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పదంలో నడిపించేందుకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మండలాన్ని దత్తత మండలం గా తీసుకోకపోయినా.... తీసుకున్న రీతిలో మండలానికి కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి మండలంలో మాయమైపోతున్న మహ్మద్ నగర్ ని దత్తత తీసుకొని రోడ్లు స్కూల్ బిల్డింగ్ అంగన్వాడి కేంద్రాలు వివిధ రకాలుగా గ్రామాన్ని అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే మండలం ఏజెన్సీ ప్రాంతం కావడంతో మరో అడుగు ముందుకేసి మరింత అభివృద్ధి చేసేందుకు మండల కేంద్రంలో ఉన్న ఎస్టీలకు ఐ టి డి ఏ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మరో వంద ఇందిర మ్మఇండ్లు మండలానికి మంజూరు చేసి నిజమైన లబ్దిదారులను ఎంపిక చేసే పనులను అధికారులకు అప్పజెప్పినట్లు వారు తెలిపారు చంద్రుగొండ మండలంలో ఉన్న 14 గ్రామపంచాయతీలలో ఎస్టీల కుటుంబాల నిష్పత్తి ప్రకారం గ్రామాల వారీగా అర్హులైన లబ్దిదారుల పేర్లను పరిశీలించి వాటినీ గెజిటెడ్ అధికారులతో ఎడ్యుకేషన్ చేసి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కు అందజేయనున్నట్లు తెలిపారు త్వరలోనే మంజూరైన పేర్లను ఎమ్మెల్యే అధికారికంగా ప్రకటన చేయనున్నట్లు ఎంపీడీవో అశోక్ తెలిపారు.

## భూమి అమ్మాలంటూ అగ్రకులానికి చెందిన భూస్వామి బెదిరింపులు...

- భూమి అమ్మకపోతే ఇబ్బందులు తప్పవు.!
- వారసత్వంగా వచ్చిన పట్టా భూమి నుండి దౌర్జన్యంగా కాలువ తీసే ప్రయత్నం.!
- రెవిన్యూ అధికారులు, భూస్వామికి కొమ్ముకాస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపణలు



**తిరుమలాయపాలెం, జూలై 08(ప్రభాత వార్త):**

మండల పరిధిలోని బీరోలు గ్రామానికి చెందిన యడెల్లి.రవి తన పూర్వీకుల ద్వారా వచ్చిన వ్యవసాయ భూమి, సర్వే నెంబర్ 103/ఇ1 103/ఇ2 రెండు ఎకరాల ఐదు గుంటల వ్యవసాయ పట్టా భూమి పై బీరోలు గ్రామంలో అగ్రకులానికి చెందిన ఓ వ్యక్తి 2008లో భూమిని తనకు విక్రయించాలని అడగగా ..నిరాకరించిన యడవల్లి.రవి భూమిని ఏదో విధంగా దగ్గించుకునేందుకు భూస్వామి రెవిన్యూ అధికారులకు థాయిలాలు ఇచ్చి రెవెన్యూ అధికారుల ద్వారా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. తన భూమి పై ఎవరైనా దౌర్జన్యంగా కాలువ తీసే ప్రయత్నం చేస్తే పురుగుమందు తాగి పొలంలోనే ఆత్మహత్య చేసుకుంటామంటున్న యడవల్లి.రవి, సతీమణి జ్యోతి ఇద్దరు కుమార్తెలు పొలం ముందే పురుగుల మందు డబ్బా తీసుకొని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ అధికారులను కొందరు పత్రికా విలేకరులు ఫోన్ ద్వారా సంప్రదించగా మాకు ఎలాంటి సంబంధం లేదని, ఇరిగేషన్ అధికారులు కాలువ వెడల్పు చేసే ప్రయత్నం చేశారని, భూమి మధ్యలో నుంచి కాలువని తీయబోమని వివరించారు. రైతు మాత్రం రెండు ఎకరాల ఐదు గంటల భూమి పట్టా ఉందని, పట్టా భూమిని చూపించి ప్రభుత్వ భూమి ఉంటే కాలువ తీసుకోవచ్చని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## బీఎస్పీ మండల అధ్యక్షునిగా శీలం రామకృష్ణ యాదవ్ నియామకం



**కూసుమంచి, జులై 8 (ప్రభాతవార్త) :**

బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ)కూసుమంచి మండల అధ్యక్షునిగా పాలేరు గ్రామానికి చెందిన శీలం రామకృష్ణ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం కూసుమంచి మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు చెరుకుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ బహుజన సమాజాన్ని చైతన్యవంతం చేయడానికి యువకులకు పార్టీ అవకాశం కల్పిస్తుందని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. పాలేరు అసెంబ్లీలో 80 శాతం ఉన్నటువంటి బహుజనులు ఏకమై భవిష్యత్ లో పాలేరును కైవసం చేసుకోవాలని కేడర్ కు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు, పాలేరు అసెంబ్లీ ఇన్ చార్జ్ బీ.ఉపేందర్, అసెంబ్లీ అధ్యక్షుడు ఎన్నెబోయిన రమేష్ యాదవ్, నాయకులు నల్లగట్టు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఆధార్ ప్రత్యేక కౌంటర్..

- టీయూడబ్ల్యూజే ఐజేయు విజ్ఞప్తి
- హామీ ఇచ్చిన అదనపు కలెక్టర్ వేణుగోపాల్



**కొత్తగూడెం టౌన్, జూలై 8 ప్రభాతవార్త:**

ఆధార్ కార్డులో సవరణల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్యాంప్ లో జర్నలిస్టుల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని మంగళవారం నాడు డియుడబ్ల్యూజే ఐజేయు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కలెక్టరేట్ ఆధార్ ఈడీఎం సైదేశ్ కు ఆదేశాలు ఇచ్చారు అదనపు కలెక్టర్. ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల కోసం ఈ మెగా క్యాంపు అనంతరం త్వరలోనే ప్రత్యేకంగా ఏర్పాటుచేసి తేదీలు తెలియజేస్తామని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సామాన్య ప్రజల కోసం ఏర్పాటుచేసిన ఈ మెగా ఆధార్ సవరణల కేంద్రంలో ఇబ్బంది పడకుండా జర్నలిస్టులందరి కోసం ఏర్పాటు చేసే తేదీలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతిష్టాత్మక దేశంలోనే తొలిసారిగా ఏర్పాటుచేసిన ఆధార్ సవరణల మెగా క్యాంప్ జూలై 9 10 వ తేదీలలో జిల్లాలోని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని చేసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తెలిపారు. కార్యక్రమంలో ఉదయ్ కుమార్ తో పాటు ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏర్పుల సుధాకర్ పాల్గొన్నారు.

## నాయకులు కార్యకర్తలతో ఎమ్మెల్యే జారే పుట్టినరోజు వేడుక



**అన్నపురెడ్డిపల్లి, జూలై 08(ప్రభాతవార్త):**

అశ్వారావుపేట నియోజకవర్గం శాసనసభ్యుడు జారే ఆదినారాయణ. అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో నాయకులు, కార్యకర్తలు మంగళవారం సాయంత్రం జరుపుకున్న తన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. నాయకులు ఘనంగా నిర్వహించిన జన్మదిన కార్యక్రమంలో ఆదినారాయణ కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. మండల వ్యాప్తంగా పది గ్రామపచాయతీల్లోని కార్యకర్తలు, నాయకులు, అభిమానులు జన్మదిన కార్యక్రమంలో పాల్గొని. పుట్టినరోజు శుభాకాంక్షలు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు తెలియజేశారు.



## ఘనంగా జారే జన్మదిన వేడుకలు

**చంద్రుగొండ ప్రభాతవార్త :**

అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ జన్మదిన వేడుకలు మండల పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ తమ గ్రామాలలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు జరుపుకొని సాయంత్రం ఏడు గంటలకు కార్యాలయానికి చేరుకొని వేడుకలకు హాజరైన జారే కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు బాన సంచ పేల్చినారు డిజె సౌండ్ లతో సంబరాలు నిర్వహించుకున్నారు కార్యకర్తల సమక్షంలో ఎమ్మెల్యే కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు మిఠాయిలు తినిపిస్తూ సెల్ఫీలతో పాటు కొన్ని స్టెప్పులు వేయడంతో కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది ఈ కార్యక్రమంలో మండలములోనే కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యే బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు అదేవిధంగా జూలూరుపాడు సిఐ ఇంద్రసేనారెడ్డి చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ ఎమ్మెల్యే జారేకు బొకే ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వెనుకకు తగ్గని ప్లాంటేషన్ బాధితులు

- ప్లాంటేషన్‌లోనే పోడుదారుల మకాం...
- పోడును సందర్శించిన ప్రజాసంఘాలనాయకులు




**కారేపల్లి జులై 8 ప్రభాతవార్త:**

సింగరేణి మండలం మాణిక్యారరావ్ఎర్రబోడు ఊటవాగు సమీపంలోని ప్లాంటేషన్ పోడు నుండి బాధితులు వెనుకకు తగ్గటం లేదు. వారు ప్లాంటేషన్ పోడులోనే మకాం వేసి అధికారుల నిర్ణయం కోసం వేచిచూస్తున్నారు. ప్లాంటేషన్ పోడుపై ఫారెస్టు అధికారులు, ప్రజాప్రతినిధులు మభ్యపుచ్చి రోజులు గడపటం తప్ప ఏమి చేయక పోవటంతో బాధితులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ప్లాంటేషన్ పోడులో సాగు చేస్తున్న బాధితులను ఫారెస్టు అధికారులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్లాంటేషన్ పోడు వద్దకు ఫారెస్టు డివిజనల్ అధికారులు చేరుకోని బాధితులతో చర్చించారు. ప్లాంటేషన్ చుట్టు హక్కుపత్రాలు ఉన్న పోడు ఉందని వాటికి తమ భూములే రికార్డులలో హద్దులుగా ఉన్నాయని ఎఫ్‌డీవో బాధితులు ఆధారాలు చూపారు. ప్లాంటేషన్‌కు కొంత భూమి ఇస్తే తమ సమస్య శాశ్వతంగా తీరుతుందని ఆశిస్తే ఫారెస్టు అధికారులు అసలుకే ఎసరు పేడుతున్నారని ఎఫ్‌డీవో వివరించారు. దీంతో ఎఫ్‌డీవో ఐదు గడువు కోరగా తాము రెండు రోజులు ప్లాంటేషన్‌లో ఏమి సాగు చేయమని తమకు న్యాయం జరగకుంటే ప్లాంటేషన్ పోడులో సాగు చేస్తామని హెచ్చరించారు. రెండు రోజుల వరకు తాము ప్లాంటేషన్ పోడు వద్దనే ఉంటామని ఎలాంటి పనులు చేయమని ఎఫ్‌డీవో తెలిపారు. పోడును సందర్శించిన ప్రజాసంఘాల నాయకులు ప్లాంటేషన్ పోడు ను ప్రజాసంఘాల నాయకులు మంగళవారం సందర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, నాయకులు కరపటి సీతారాములు, పండగ కొండయ్య, ఐనాల వెంకటేశ్వర్లు, గిరిజన సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి దుగ్గి కృష్ణ, నాయకులు కరపటి లక్ష్మయ్య, ఎప్ఆర్‌సీ కమిటీ ౘెర్మన్ వజ్జా రామారావు లు ప్లాంటేషన్ పోడు వద్దకు చేరుకోని బాధితులతో మాట్లాడారు. తమకు ప్రత్యామ్నాయం పోడు చూపుతామని 2020 సంవత్సరంలో 60 మంది పోడుదారుల నుండి 50 హెక్టార్లు పోడును సేకరించిన ఫారెస్టు అధికారులు ప్రత్యామ్నాయ పోడు చూపకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితులు నాయకులకు వివరించారు. ఈసందర్బంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాపాలన అంటూ పోడుదారులపై పాత టీఆర్ఎస్ వలె నిర్భాందాలు విధిస్తుందని విమర్శించారు. పేద్కలెన పోడుదారులకు 5 ఎకరాలకు పోడు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఫారెస్టు హామీ ఇచ్చినట్లుగా పోడుదారులకు ప్రత్యామ్నాయ భూమి చూపాలన్నారు. వైరా ఎమ్మెల్యే వెంటనే జోక్యం చేసుకోని ప్లాంటేషన్ పోడుదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పోడుదారుల పోరాటం న్యాయమైందని వారికి పోడు దక్కేవరు అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పోడురైతులు రమేష్, అరుణ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వైయస్సార్ సేవలు మరువలేనివి

- మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి

**కామేపల్లి, జూలై 8 ప్రభాతవార్త:**



కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కెప్టెన్ బంజర గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మంగళ వారం వారి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించి కేక్ కట్ చేసి ఘనంగా స్వీట్లు పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ అ ధ్యక్షులు గింజల నరసింహారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ క ష్ట కాలంలో ఉన్నప్పుడు పాద యాత్ర చేసి ప్రజలను ఏకం చేసి ఇటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మన దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం లో సింహభాగం వహించినది వైయస్సా ర్ అన్నారు. ఆనాడు పెట్టిన సంక్షేమ పథకాలే ప్రజల కు నిస్వార్ధంగా అందినాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షు లు రెడబోతు గోపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్య నారాయణ, మాజీ ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, మా జీ ఎంపీపీ మలోత్ సరి రామ్ నాయక్, సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, మార్కె ట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బా వ్ సింగ్, కెప్టెన్ బంజర కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఎస్.కె కాసిం, ఆదివాసీ నాయకులు, మాజీ సర్పంచ్ అరెం రవి, వెన్ను హరి, నాగేశ్వరరావు, శ్రీను, మండల కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ బాలు నాయక్, ఉప సర్పంచ్ కొమ్మినేని శ్రీనివాస్, జక్కంపూ డి వెంకటేశ్వర్లు, చామంతుల విశ్వనాథం, బానోత్ ఉపేందర్, జక్కంపూడి శ్రీను, మొగిలి శ్రీను, భూక్య కిషన్, గుండ్ల రమేష్, గ్రామ నాయకు లు, కార్యకర్తలు, వైస్సా ర్ , అభిమానులు పాల్గొన్నారు.

# ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

## ఫీజులు నియంత్రణపై విద్యాశాఖ నిఘ ఏది

## ఏఐఎస్ఎఫ్ ఆందోళనతో దిగి వచ్చిన అధికారులు

## సెంట్ విన్సెంట్ విద్యాసంస్థల బుక్స్,యూనిఫామ్ గౌడౌన్స్ సీజ్

ఎర్రుపాలెం జూన్ 8 ప్రభాతవార్త

రాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా ఫీజులు దోపిడీకి పాల్పడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారులు తనిఖీలు శూన్యమనీ విద్యాహక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ రంగురంగుల బ్రోచర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను బురిడీ కొట్టిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ ప్రభుత్వం డిమాండ్ చేశారు, మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఎర్రిపాలెం మండల సమితి ఆధ్వర్యంలో సెంట్ విన్సెంట్ విద్యాసంస్థల అధిక ఫీజులు తగ్గించాలని ఆందోళన నిర్వహించగా అధికారులు దిగివచ్చి సెంట్ విన్సెంట్ విద్యాసంస్థలపై ఎర్రిపాలెం ఎంఈఓ గోడౌన్స్ ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఫీజులు పేరుతో వసూలు దందా కొనసాగిస్తున్నారన్నారు విద్యను అంగడి సరుకుగా మార్చేసి అడ్మిషన్ తీసుకోవాలంటే డొనేషన్లు బుక్స్ కు సపరేటు యూనిఫామ్ కు సపరేట్ అని ఐఐటి ఫౌండేషన్ కు వేరే ఫీజు అని ఇలా రకరకాల కోర్సులు బ్రోచర్స్ తో అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నారన్నా అయినా ప్రభుత్వం మాత్రం చోద్యం చూస్తుందే తప్ప ఫీజులు నియంత్రించడంలో వైఫల్యం చెందిందన్నారు పేద విద్యార్థి తల్లిదండ్రులను ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు ఆసరాగా చేసుకొని కాసులు వసూలుకు పాల్పడుతున్న విద్య హక్కు చట్టాన్ని తుంగలో తొక్కి అక్రమావస్తులకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న ఫీజులు వివరాలను నోటీసు బోర్డులో ఉంచాలి విద్య హక్కు చట్టం ప్రకారం విద్యకు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఎస్సీ ఎస్టీ బీసీ వికలాంగులు పేదల వర్గాల విద్యార్థులకు 25!! పీజ రాయితీ ఇవ్వాలని ఇది ఏ కోశానా అమలు జరగడం లేదన్నారు జీవో నెంబర్ 42, 2010 ప్రకారం డొనేషన్లు క్యాప్టేషన్ ఫీజులు వసూలు చేయరాదని ఆట స్థలం తప్పనిసరిగా మండల





పరిధిలో 2000 చదరపు మీటర్లు ఉండాలని నిబంధనలు ఉన్నా ఆ నిబంధన తుంగలో తొక్కి తముష్టానుసారంగా వ్యవహరిస్తున్న జిల్లా విద్యాశాఖ మాత్రం నిమ్మకు నిరత్తినట్టుగా వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు సెంటు విన్సెంట్ విద్యాసంస్థలు స్కూల్లోనే అనుమతులు లేకుండా బుక్స్ యూనిఫామ్ స్పోర్ట్స్ డ్రెస్సులు షూస్ ఇంకా కొన్ని రకాల వస్తువులను గోడౌన్స్ లో పెట్టి లక్షల రూపాయల దందాను నడుపుతున్న జిల్లా విద్యాశాఖ అధికారులకు మాత్రం అంటి అంట వివరించడం చాలా బాధాకరం అన్నారు.తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై దాడులు నిర్వహించి పర్మిషన్ లేనటువంటి విద్యాసంస్థలను తక్షణమే సీజ్ చేయాలని చెప్పని ఏఐఎస్ఎఫ్ అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఖమ్మం జిల్లా సమితి డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఉగ్గం సురేష్ ఎర్రుపాలెం మండల నాయకులు సాయి మణికంఠ పాల్గొన్నారు.

# విద్యార్థిని చదువుకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం

మధిర జూలై 8 ప్రభాతవార్త

ఐఐటి కాన్పూర్ లో సీటు సాధించిన ఆత్కూరు గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థిని సుమాంజలికి అమెరికాలో స్థిరపడిన డాక్టర్ జోయ చిట్టిరెడ్డి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసింది.టెక్సాస్ రాష్ట్రం ఉంటున్న జోయా చిట్టి రెడ్డి సిరిపురం గ్రామానికి చెందిన గుజ్జు అరుణ ద్వారా విషయం తెలుసుకుని ఆమె ద్వారా తన వంతు సహాయంగా ఈ ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపింది. విద్యార్థి ఉన్నత చదువులు చదివి స్థిరపడాలని డాక్టర్ జోయ ఆకాంక్షను వ్యక్తం చేసింది.

# అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలి

ప్రభాతవార్త ముదిగొండ



మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని అప్పుడే సమాజం తోపాటు కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని ఎపియం కల్పన అన్నారు. మహిళా శక్తి సంబరాలను ముదిగొండ స్త్రీ శక్తి భవనం లోనిర్వహించారు.ఈసందర్భంగా ఎపియం మాట్లాడుతూ మహిళలందరూ అక్షరాస్యతను కలిగి ఉండాలన్నారు.ప్రతి గ్రామ సంఘము స్వయంకృషి మండల మహిళా సమైక్యలో మహిళలు సాధికారత సంఘములో ఉండటం వల్ల ప్రయోజనాలు ఉన్నాయన్నారు. గ్రామ సంఘాల యొక్క ఆలోచన విధానం మహిళ ఎలా అభివృద్ధి చెందాలన్న విషయలను తెలియజేశారు.అనంతరం ఉత్తమ సంఘ సభ్యురాలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీసీలు అనురాధ, రాజేశ్వరి, నాగేశ్వరరావు, సైదులు, హరికృష్ణ ,వెంకట రామారావు, కవిత, ఈశ్వరమ్మ, ప్రసాదు మండల అధ్యక్షురాలు ఉమారాణి కార్యదర్శి కళ్యాణి కోశాధికారి మోనిక పాల్గొన్నారు.

# బోనకల్‌లో నూతన విద్యుత్ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేయాలి

## ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ హెచ్ ఆర్డి ప్రభాకర్

బోనకల్, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని బోనకల్ విద్యుత్ కార్యాలయంలో ఎన్పీడీసీఎల్ హెచ్ఆర్డి డైరెక్టర్ ప్రభాకర్ బోనకల్ కు నూతన విద్యుత్ డివిజన్ కార్యాలయముల్లో ఆయన మాట్లాడుతూ అసిస్టెంట్ డివిజన్ కార్యాలయము, రెవిన్యూ కార్యాలయాలు, ఏర్పాటు చేయాలని ఎన్పీడీసీఎల్ అధికారులు స్థల పరిశీలన చేశారు దీని ద్వారా అధికారులు ప్రజలకు దగ్గర ఉండటం వలన విద్యుత్ సమస్యలు త్వరగా తగ్గించవచ్చని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం సూపరిడెంట్ ఇంజనీర్ శ్రీనివాస చారి, వైరా డివిజనల్ ఇంజనీర్ బండి శ్రీనివాసరావు, వైరా అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కిరణ్, బోనకల్ సబ్ ఇంజనీర్ హరి ప్రవీణ్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ శేషగిరిరావు, రావినూతల లైన్ ఇన్స్పెక్టర్ నరసింహారెడ్డి, బ్రాహ్మణపల్లి అసిస్టెంట్ లైన్మెన్ రమేష్, బోనకల్ అసిస్టెంట్ లైన్మెన్ రాజేష్, పెద్ద బీరవల్లి అన్మాడ్ తిరుపతిరావు, గార్లపాడు అసిస్టెంట్ లైన్మెన్ అర్జున్, గోవిందాపురం ఎల్ అన్మాడ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితా తయారీలో బిఎల్ఓలే కీలకం

## శిక్షణ సామర్ధం పెంపు అవగాహన కార్యక్రమంలో తాసిల్దారు రాంబాబు

మధిర జూలై 8 ప్రభాతవార్త

ఎన్నికల ప్రక్రియలో కీలకమైన హోటల్ జాబితా తయారీ లో బిఎల్ఓ ల పాత్ర కీలకమని తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు తెలిపారు మంగళవారం మండల పరిధిలోని బిఎల్ఓ లకు శిక్షణ మరియు సామర్ధ్య పెంపు అవగాహన కార్యక్రమం పట్టణంలోని టీవీఎం ఉన్నత పాఠశాలలో ఎన్నికల నాయబ్ తాసిల్దార్ డేవిడ్ కరుణాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ బిఎల్ఓ లు అందరూ మీ పరిధిలోగల 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటరుగా నమోదు చేయాలని, ప్రతి బిఎల్వో ఫారం 6,6ఎ,7,8 లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కోరారు, క్షేత్రస్థాయిలో మీ విధులను చక్కగా నిర్వహించాలని ,మీ పాత్రను సమర్ధవంతంగా పోషించాలని తెలిపారు. ఎన్నికల డి టి డేవిడ్ కరుణాకర్ మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ శీ.ఆర్ లో బిఎల్ఓ విధులు ,ఇంటింటి గణన, బి ఎల్ ఓ యాప్,ఓటర్ హెల్ప్ లైన్ యాప్, సి విజిల్ యాప్ కలిగి




ఉండాలని తెలిపారు. మధిర నియోజకవర్గ ఏ ఎల్ ఎం టి లు ఎండి. జమీర్, జె. విశ్వనాథం లు శిక్షణ కార్యక్రమంలో ఫారం 6,6ఎ,7,8 నిలిపి ఆఫీసులో తయారు చేయవలసిన అభ్యంతరాలకు సంబంధించిన వివిధ పారాలు 9, 10, 11,11 ఎ, 11 బిబీ, నజరీ నక్ష, బిఎల్ఓ ఆప్, ఓటర్ హెల్ప్ లైన్ యాప్, బూత్ స్థాయి వాలంటీర్లు తీలిజు, బూతు స్థాయి అవగాహన బృందాలు బీఏబి, బూత్ లెవెల్ ఏజెంట్ బీఎలి, స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ శీ.ఆ ల గురించి పూర్తి అవగాహనతో పి పి టి ల ద్వారా వివరించడం జరిగినది .చివరగా బిఎల్ఓ ల అందరికి అన్లైన్ లింకు ద్వారా ఎగ్జామ్ నిర్వహించడం జరిగింది ..ఈ కార్యక్రమంలో ఆర్ ఐ భాను ప్రసాద్, ఏ ఎస్ ఓ సాయి, ఎస్ ఏ వాసు, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సీత్ల దేవతను దర్శించుకున్న బాణాపురం గ్రామ కాంగ్రెస్ యువజన నాయకులు

ప్రభాతవార్త ముదిగొండ



గిరిజనులైన లంబాడీలు ఎంతో పవిత్రతో జరుపుకునే మొదటి పండుగ సీత్ల పండుగ. ఆ రోజు సీత్లా భవానీని పూజిస్తారు. కలరా వంటి మహమ్మారులు ప్రబలకుండా భవానీ కాపాడుతుందని బంజారాల నమ్మకం. తండాలో ఉన్న పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్ల వంటివి పెరగాలనీ, దూడలకు పాలు సరిపోను ఉండాలనీ, గడ్డి బాగా దొరకాలనీ, క్రూర మృగాల బారిన పడకుండా ఉండాలనీ, అటవీ సంపద తరగకూడదనీ, సీత్ల తల్లికి మొక్కులు తీర్చు కుంటారు.వివిధ తండాల్లో ఆయా తండాల పెద్ద మనుషు లంతా కలిసి ఆషాఢమాసంలో ఒక మంగళవారాన్ని ఎంచుకొని సీత్ల పండుగను జరుపుతారు. ఇలా ప్రతి సంవత్సరంమంగళవారం రోజు మాత్రమే జరపడం ఆనవాయితీగా వస్తోంది. తండాల సరిహద్దుల్లోని పొలి మేరల కూడలి వద్ద సీత్ల భవానీని ప్రతిష్టిస్తారు. పురుషులంతా దప్పువాయిద్యాలు వాయిస్తూ కోళ్ల, మేకలతో; మహిళలు బోనాలు ఎత్తుకుని నృత్యాలు చేసుకుంటూ అమ్మవారు ఉన్న ప్రదేశానికి వెళ్తారు.ఈ క్రమంలో అందరూ కలిసి పాటలు పాడుతారు. ప్రత్యేక పూజలు చేస్తారు. అమ్మవారికి నైవేద్యంగా గుగ్గిళ్ల, లాప్సి పాయసం సమర్పిస్తారు. కోళ్ల మేకలను బలి ఇచ్చి వాటి పైనుంచి పశువులను దాటిస్తారు. ఓ బంజారా పెద్ద మనిషిని పూజారిగా ఉంచి ఆయన చేతుల మీదుగా దేవత పూజాకార్యక్రమం నిర్వహిం చడం బంజారాల ఆచారం. పూజా కార్యక్రమం అంతా గిరిజన సంప్రదాయాలనుప్రతిబింబిస్తుంది. ఈ కార్యక్రమం జోన్ ఇంచార్జ్ ధర్మానాయక్, గ్రామ కాంగ్రెస్ నాయకులు గుండు వెంకటేశ్వర్లు, వత్సవాయి లక్ష్మీనారాయణ, జగన్ లంబాడీ కుల పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వంగవీడులో ఘనంగా శీత్ల భవాని పండుగ

## సంప్రదాయ బద్దంగా బంజారాల వేడుక

మధిర జూలై 8 ప్రభాతవార్త

బంజారాల సంప్రదాయ శీత్ల భవాని పండుగ వేడుకలను సాంప్రదాయబద్దంగా మంగళవారం నిర్వహించారు. మండల పరిధిలోని వంగవీడు గ్రామంలో పెద్ద ఎత్తున బంజారాలు ప్రకృతి ఆధారంగా జీవనం సాగిస్తున్న బంజారాల సాంస్కృతిక చిహ్నాంగా కొలుచుకునే శీ భవాని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తమ దైవం ప్రకృతి తల్లి గా భావించి ప్రతి ఏడాది ఆషాడ మాసంలో మంగళవారం నాడు ఈ వేడుకలు నిర్వహించడం సాంప్రదాయంగా కొనసాగుతూ వస్తోంది.

ఈ క్రమంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలోతండా పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.తండా సరిహద్దుల్లోని పొలిమేర కూడలి వద్ద శీతల భవాని ప్రతిష్టను ఏర్పాటు చేసి, పురుషులు నంగారా వాయిద్యాలు వాయిస్తూ, మహిళలు, యువతులు బోనాలతో ఆడుతూ పాడుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు .

## వేపకుంట్ల గ్రామంలో వరి వెదజల్లు పద్ధతిపై రైతులకు అవగాహన

రఘునాథపాలెం జూలై 8 ప్రభాతవార్త.




ఖమ్మం అర్బన్ ఏడిఏ కొంగర వెంకటేశ్వరరావు రఘునాథపాలెం మండలంలోని వేపకుంట్ల గ్రామంలో నా ణ్యమైన విత్తనం వాడకం ఎద సల్లే విధానంపై అర్బన్ ఏ డి ఏ కొంగర వెంకటేశ్వర్లు రైతులకు అవగాహన కల్పించారు . సందర్భంగా ఆయన ప్రతి గ్రామం లో కార్యక్రమం లో పంపిణీ చేసినటువంటి సిద్ధి అనే వరి రకాన్ని పొడి దుక్కిలో వెదజల్లే పద్ధతి ద్వారా పండించే విధానంలో మెలకువలను రైతులకు సూచించడం జరిగింది. ఎకరానికి 10 కేజీలు విత్తనం వెదజల్లే పద్ధతిలో సరిపోతుందని దీని ద్వారా విత్తనం ఖర్చు కూడా రైతుకి తగ్గుతుందని అదేవిధంగా వెదజల్లే పద్ధతి వల్ల నాటు కూలీల ఖర్చు సుమారు ఎకరానికి 5000 నుంచి 6000 రూపాయలు ఆదా అవుతుంది అని తెలియజేయడం జరిగింది. వెదజల్లే పద్ధతిలో కలుపు నివారణకు బిస్ పైరీ బ్యాక్ సోడియం నామిని గోల్డ్ అనే కలుపు మందును విత్తనం మొలచిన 20 రోజుల లోపల కొట్టుకున్నట్లయితే సమర్థవంతంగా కలుపు నివారణ జరుగుతుందని రైతులకు సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర్ రెడ్డి రఘునాథపాలెం వ్యవసాయ విస్తరణ అధికారి ప్రతిభ రైతులు ఉప్పెర్ల సురేష్, పొట్లపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు

ఖమ్మం ప్రభాతవార్త

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా, వైయస్ రాజశేఖరరెడ్డి 76 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగ దుర్గాప్రసాద్, మేయర్ పునుకొల్లు నీరజ, పార్టీ శ్రేణులతో కలసి వైయస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించినారు. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ...ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో స్థిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిన మహోన్నత నాయకుడు దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలని వారి అభివృద్ధి లక్ష ్యంగా పెట్టుకొని రాష్ట్రాన్ని పరిపాలించి, నట్లు పేర్కొన్నారు. ఒకపక్క సంక్షేమాన్ని మరోపక్క అభివృద్ధిని రెండు , కల్లుగా భావించి అనేక పథకాలను తీసుకొచ్చి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయినారు అన్నారు. ఆయన యువజన కాంగ్రెస్ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి దాకా ఎదిగిన విధానం అతని క్రమశిక్షణ నిబద్దత తెలియజేస్తుందన్నారు. మనం అందరం వారు చూపిన బాటలో నడవడమే మనం వారికిచ్చే ఘన నివాళులు అని అన్నారు.కార్యక్రమంలో వీరితో పాటు బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, జిల్లా అనుబంధ సంఘ అద్యక్షులు దొబ్బల సౌజన్య, వేజెండ్ల , సాయి కుమార్, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా ఓబీసీ సెల్ ఉపాద్యక్షులు గజ్జి సూర్యనారాయణ,నగర అనుబంధ సంఘ అద్యక్షులు షేక్ అబ్బాస్ భేగ్,దేవత్ శంకర్ నాయక్, బాణాల లక్ష ్మణ్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు,దుద్దుకూరి వేంకటేశ్వరరావు,లకావత్ సైదులు నాయక్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు ,నాయకులు మిక్కిలినేని నరేంద్ర, కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, జాకీర్ హుస్సేన్, లింగాల రవికుమార్,కమతం రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, జహీర్ భాయ్, రజ్జీ, గడ్డం వెంకటయ్య,తూములూరి లక్ష్మీ ్మ నరసింహారావు, పర్వత శ్రీనివాస్, హరినాథ్, శ్రీనివాస్, నల్లపు తదితర నాయకులు పాల్గొన్నారు.



## ముగిసిన ఎప్ సెట్ కౌన్సిలింగ్

ఖమ్మం విద్యా విభాగం జూలై8, ప్రభాత వార్త:



ఈనెల 1 నుంచి మొదలైన ఎప్ సెట్ 2025, ప్రవేశాల కౌన్సిలింగ్ ఫస్ట్ పేజ్ మంగళవారం తో ముగిసిందిని ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా తెలిపారు.చివరిరోజున 800 మంది స్లాట్ బుకింగ్ చేసుకోగా 780మంది హాజరయ్యారని కౌన్సిలింగ్ కోఆర్డినేటర్ డా.చందాసుధాకర్ వెల్లడించారు.గత ఎనిమిది రోజులు గా కొనసాగిన కౌన్సిలింగ్ కు తెలంగాణ రాష్ట్రం లో వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు.చివరిరోజు మంగళవారం వివిధ కారణాంతరాలవల్ల సకాలంలో సమర్పించని విద్యార్థుల ఇన్ కం, స్టడీ, తదితర సర్టిఫికెట్ల ను అప్డేట్ చేసినట్లు వెల్లడించారు.

## ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డుల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

### జిల్లా సంక్షేమ అధికారి కీసర రాంగోపాల్ రెడ్డి

ఖమ్మం, జూలై 8, ప్రభాత వార్త:

సాహసాన్ని ప్రదర్శించి ఆపదలో ఉన్న బాలబాలికలను రక్షి ంచిన బాలలు, స్వచ్ఛంద సంస్థలకు జిల్లా మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ 2025-26 సంవత్సరానికి ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డుల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి కీసర రాంగోపాల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.నూతన ఆవిష్కరణలు, అసాధారణ ప్రతిభాపాటవాలు, ఆటలు, కళలు, సాహిత్యం, సామాజిక సేవ, ధైర్య సాహస కార్యక్రమాలు తదితర అంశాలలో అవార్డులను అందజేయబడతాయని సంక్షేమ అధికారి తెలిపారు. ఈ అవార్డుల కోసం 5 ఏళ్ళు ఆ పైబడి, 18 ఏళ్ళు లోపు ఉన్న బాలబాలికలు (31 జూలై 2025 నాటికి) ఉండాలని తెలిపారు. అవార్డును పొందేందుకు స్వచ్ఛంద సంస్థలు, ఏడేళ్లు ఆపైన బాలబాలికల కొరకు అద్భుతంగా కృషి చేసి వారి జీవితాల్లో మార్పు తెచ్చినవై ఉండాలని సంక్షేమ అధికారి అన్నారు. అర్హులైన బాలబాలికలు, స్వచ్ఛంద సంస్థలు ఆన్ లైన్లో https://awards.gov.in అనే వెబ్ సైట్ లో 31 జూలై, 2025 లోపు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఇట్టి వెబ్ సైట్ నందు దరఖాస్తును సమర్పించిన వారు, అట్టి దరఖాస్తు కాపీని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, కలెక్టరేట్, రెండవ అంతస్తు, రూమ్ న్నె. ఎస్ 31, వి.వి. పాలెం, ఖమ్మం నందు సమర్పించాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

## మైనార్టీ శాఖా మంత్రిని కలిసిన మహమ్మద్ జావేద్

### పలు సమస్యలపై వినతి

ఖమ్మం ప్రభాతవార్త

మైనారిటీ శాఖ మంత్రి ఆడ్లూరి లక్ష ్మణ్ కుమార్ ను పిసిసి సభ్యులు, ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ అంబేద్కర్ సచివాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మంత్రి తో మాట్లాడుతూ...ఖాళీగా ఉన్న 672 ఉర్దూ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరారు.రానున్న రోజుల్లో ఉర్దూ మీడియం విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడే అవకాశం ఉన్నందున చొరవ చూపి పెండింగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు.మంత్రిని కలిసిన వారిలో అబ్దుల్ హాఫీజ్, బషీర్, సమీరా సుల్తానా, అన్వర్, ఫాతిమా, నిషా సభ, ఆస్మ తబసుం, ఫహిదా బేగం, అమ్మది బేగం తదితరులు పాల్గొన్నారు.






## పట్టాభిరాంకు ఘన నివాళులర్పించిన కళాకారులు

ఖమ్మం కల్చరల్ జూలై 8 ప్రభాత వార్త:



స్వరసుధ ఉపాధ్యక్షులు,ప్రముఖ గాయకులు వీవీ రెడ్డి నివాళులర్పించి ప్రసంగిస్తూ విద్యార్థులనుంచి ఐఏఎస్,ఐపీఎస్ ల వరకు పట్టాభిరాం మార్గదర్శకులై స్ఫూర్తి నింపారని,పోటీ పరీక్షలు రాసే విద్యార్థుల్లో స్థైర్యాన్ని ధైర్యాన్ని నింపి వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఎన్నో పుస్తకాలు రచించారని తద్వారా ఎందరో విజేతలుగా రాణించడానికి బాటలు వేశారని కొనియాడారు.కళాకారులు జుజ్జూరు మాట్లాడుతూ పట్టాభిరాం ప్రభావం తనపై అమితంగా వుందని తెలిపారు.మరో కళాకారుడు రాజు,నాగేంద్రబాబు మాట్లాడుతూ సమాజానికి పట్టాభి చేసిన సేవలు నెమరు వేసుకున్నారు.మెజీషియన్ రాజా మాట్లాడుతూ తనకెంతో ప్రేరణ కలిగించిన పట్టాభిరాం మరణం తీరని లోటన్నారు.మల్లం రమేష్ ద్వారా తనకు పట్టాభిరాంతో ప్రత్యక్ష అనుభవం కలిగిందని వ్యాఖ్యాత జిల్లేపల్లి రమేష్ అన్నారు. జ్ఞానవంతుడైన పట్టాభిరాం ఎన్నో రంగాల్లో రాణించి వాటికి తన పేరుకు తగ్గట్టుగా పట్టాభిషేకం చేశారని అభివర్ణించారు. కార్యక్రమంలో రచయిత విద్యాసాగర్ తోపాటు పలువురు కళాకారులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## ఘనంగా శెట్టి రంగారావు జన్మదిన వేడుకలు:

ఖమ్మం కార్పొరేషన్ జూలై 08 ప్రభాతవార్తా

రాష్ట్ర మున్నూరు కాపు నాయకులుజిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు 59 వ జన్మ దినోత్సవం సందర్భంగా స్థానిక కార్పొరేటర్ రాపర్తి శరత్ డివిజన్ ఆఫీసు నందు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.. మున్నూరు కాపు పెద్దలు జిల్లా వ్యాపితంగా హాజరయ్యి శెట్టి రంగారావు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు.. అనంతరం కేక్ కటింగ్ చేపించటం జరిగింది.. అనంతరం రాపర్తి శరత్ అధ్యక్షతన జరిగిన చిన్నపాటి సభలో పుట్టినరోజు జరుపుకుంటున్న శెట్టి రంగారావు గారు మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యి మెదటిసారి తన పుట్టినరోజు వేడుకలు ఆత్మీయ బంధువుల మధ్య జరుగుతున్నందుకు ఆనందంగా వున్నదని తెలియచేసారు.. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు రాష్ట, జిల్లా నాయకులు పొదిల రవి,పసుపులేటి దేనేందర్, కనిశెట్టి నర్సయ్య, మరియు నగర కార్పొరేటర్ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి, సిపిఎమ్ మహిళా నాయకురాలు జి శ్రీదేవి, నగర అధ్యక్షుడు మడూరి పూర్ణ,జివివియల్ నరసింహారావు, సముద్రాల శ్రీను, చెరుకూరి పూర్ణ, మడూరి సైదారావు, యర్రా అప్పారావు, తోటకూరి శివయ్య, మాటేటి రవి, పత్తిపాక రమేష్, చౌడం నరసింహరావు, రాపర్తి రవి, తీగల నరేష్, ఘంటా భాస్కర్ రావు, ఆర్, కె నాయుడు, సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి, నాంపల్లి శంకరయ్య, ఆకుల సురేష్,హారికా నాయుడు, పసుపులేటి నాగరాజు, కనపర్తి మెహన్ రావు, పిన్ని సత్యనారాయణ, కట్టెకోల మల్లికార్జునరావు, జమ్మిశెట్టి నిరంజన్,కూసు శ్రీను మరియు అన్నం వీర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..



# పచ్చదనంతోనే ఆరోగ్యం

## - అడవులు ఉంటేనే వర్షాలు

## - మణుగూరు ఎఫ్‌డీవో కార్యాలయంలో వనమహోత్సవం ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం



మణుగూరు, ప్రభాతవార్త, జూలై 08 : పచ్చదనంతోనే మంచి ఆరోగ్యమని, అడవులుంటేనే సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఎఫ్‌డీవో కార్యాలయం ఆవరణంలో అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవం - 2025 కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. పినపాక నియోజకవర్గాన్ని హరితవనంగా మార్చేందుకు అన్నివర్గాల ప్రజలు వనమహోత్సవంలో భాగస్వాములు కావాలన్నారు. ప్రతిఇంటా ఖాళీప్రదేశాల్లో మొక్కలు నాటి పరిరక్షించాలని అన్నారు. ప్రకృతిని మనం కాపాడుకోవాలని అప్పుడే ప్రకృతి మనలను కాపాడుతుందన్నారు. వర్షాలు కూడా సమృద్ధిగా కురుస్తాయన్నారు.



## - పచ్చదనంతోనే సకాలంలో వర్షాలు : సయ్యద్ మక్సూద్ మోయిద్దీన్

అడవుల పచ్చదనంతోనే వర్షాలు సకాలంలో కురుస్తాయని మణుగూరు ఎఫ్‌డీవో సయ్యద్ మక్సూద్ మోయిద్దీన్‌అన్నారు. ఆయన మంగళవారం వనమహోత్సవం-2025 కార్యక్రమంలో భాగంగా మణుగూరు సబ్‌డివిజన్‌లో లక్షమొక్కలు నాటనున్నట్లు తెలిపారు. ఇందుకు అవసరమైన ప్రణాళిక తయారుచేసుకున్నట్లు ఈ నెల 31వరకు లక్ష్యమొక్కలు నాటుతామన్నారు. తల్లి పేరుతో ప్రతిఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్నివర్గాల ప్రజలను భాగస్వాములను చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్‌వో పి.ఉపేంద్ర, ఎస్.రమేష్, ఏవో రాయల పుల్లారావు, సెక్షన్, బీట్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.




# కంది, పెసర పంటలను పరిశీలించిన ఏఈవో లక్ష్మణరావు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 08 :



మండలంలోని కంది, పెసర పంటలను మణుగూరు వ్యవసాయ విస్తీర్ణ అధికారి కొమరం లక్ష్మణరావు మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అవసరమైతేనే పంటలకు రసాయనిక పురుగుల మందులు వాడాలని, ఈ పంట ద్వారా వచ్చిన విత్తనాలను తదుపరి సీజన్ పంటలకు వాడుకునే విధంగా రైతులు విత్తనాలు తయారుచేసుకోవాలన్నారు. అందుకోసమే రైతులకు నాణ్యమైన విత్తనాలను వ్యవసాయశాఖ పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీ కోండ్రు మల్లేష్, రైతులు కుర్సం భవాని, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రభుత్వంతోనే ప్రజలకు మేలు

## - సొంతింటికల ప్రభుత్వ సంకల్పం

## - మణుగూరులో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 08 :





ప్రజాప్రభుత్వంతోనే ప్రజలకు అన్నిరకాలుగా మేలుజరుగుతుందని, ఎన్నికల ముందు ఇచ్చిన మాటప్రకారం కాంగ్రెస్‌ప్రభుత్వం అన్నిహామీలను నెరవేరుస్తుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలోని హనుమాన్‌ఫంక్షన్‌హాలు నందు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరుపత్రాలు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..పినపాక నియోజకవర్గానికి 3500ల ఇండ్లు మంజూరువచ్చాయన్నారు. అదనంగా మరో 1000ఇండ్లను అడగ్గానే రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఇప్పించారన్నారు. పినపాక నియోజకవర్గానికి మొత్తం 4500ల ఇండ్లు మంజూరువచ్చాయని, ఇండ్లులేని ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే రాష్ట్రప్రభుత్వ సంకల్పమన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని ఎవరైనా చెబితే వారిని నమ్మవద్దన్నారు. ఇండ్లు మంజూరువచ్చిన లబ్ధిదారులు త్వరగా ఇండ్ల నిర్మాణాలు పూర్తిచేసుకోవాలన్నారు. మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని, రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందజేయడంతోపాటు పుస్తకాలు, బట్టలు అందజేస్తుందన్నారు. మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో మెరుగైన వైద్యసదుపాయాలు కల్పించడం జరిగిందని, అవసరమైన వైద్యులను కూడా రాష్ట్రప్రభుత్వం నియమించిందని ప్రజలు ఆస్పత్రిలో వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మణుగూరు మండలం, పట్టణంలోని కోడిపుంజులవాగు, మొట్లవాగు, కట్టువాగుల పూడికతీత పనులు రూ.1.40కోట్ల వ్యయంతో జరుగుతున్నాయన్నారు. వర్షాలకు ఎలాంటి వరదనీరు ఇండ్లలోకి రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, పూడికతీత పనులు వేగవంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్‌ఆఫీసర్ స్వర్ణలత లెనినా, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, తహశీల్దార్ అద్దంకి నరేష్, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఏఈలు రామారావు, సంతోష్, మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు పీర్నాకి నవీన్, తరుణ్‌రెడ్డి, సుబ్బారెడ్డి, గణేష్‌రెడ్డి, సౌజన్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 08 :



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు మంగళవారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, తరుణ్‌రెడ్డి, కూచిపూడిబాబు, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రికసమ్మెకు సంపూర్ణమద్దతు

## - సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 08 :



కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి కార్మికవ్యతిరేక నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ కార్మికసంఘాలు ఈనెల 9న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రికసమ్మెకు సీపీఐ సంపూర్ణమద్దతు తెలియజేస్తుందని ఆపార్టీ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్ అన్నారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఈ దేశవ్యాప్త సమ్మెలో అన్నివర్గాల కార్మికులు భాగస్వాములై విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రాయల భిక్షం, గద్దం వెంకటేశ్వర్లు, కొత్తపల్లి సీతారాములు, బోశెట్టి సంపత్ పాల్గొన్నారు.

## - సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

ఈ నెల 9న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రికసమ్మెలో మణుగూరు ఏరియా సింగరేణి కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఏరియా జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం వారు కొండాపురం భూగర్భగని, పీకేఓసీ-4, ఏరియా స్టోర్స్ వద్ద జరిగిన గేట్‌మీటింగ్‌ల్లో పాల్గొని మాట్లాడారు. పెట్టుబడులు కార్పోరేట్ సంస్థలకు మేలుచేసేవిధంగా నాలుగు లేబర్‌కోడ్‌లను కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టి కార్మికవర్గాన్ని కీలుబొమ్మగా మార్చే దుర్మార్గమైన చర్యను పూర్తిగా వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నట్లు ఈ సమ్మెలో పెద్దఎత్తున సింగరేణి కార్మికవర్గం పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు సి.త్యాగరాజన్, వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, అబ్దుల్ రవూఫ్, రామనర్సయ్య, మేకల ఈశ్వర్, బ్రహ్మాచారి, వెంకటరత్నం, సాంబశివరావు, నాగెల్లి వెంకటేశ్వర్లు, బంగారి పవన్‌కుమార్, అశోక్, నగేష్, గంగాధర్, మధుసూదన్‌రెడ్డి, జాన్, రవి, రామకృష్ణ, మల్లేష్, ఈసం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థికి ఆర్థికసహాయం

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 08 :



నిరుపేద విద్యార్థికి స్కూలుఫీజు కోసం భరోసా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం సొసైటీ సభ్యురాలు లీలా ఆర్థికసహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ఎండీ అమీనుద్దీన్, సభ్యులు స్వరూపారాణి, ఇన్‌చార్జిప్రిన్సిపాల్ వేణు, పీఈటీ షమీన్ తదితరులు పాల్గొన్నారు.

# పి హెచ్ డి పట్టా అందుకున్న పిడి రఘు

ఇల్లందు అర్బన్ జూలై 8, ప్రభాతవార్త:

కాకతీయ విశ్వవిద్యాలయంలో జరిగిన 23వ స్నాతకోత్సవంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుభాష్ నగర్ ఇల్లందులో పిడిగా విధులు నిర్వహిస్తున్న రఘు పిహెచ్డీ పట్టాను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ చేతుల అందుకున్నారు. వ్యాయామ విద్యలో ది ఎఫెక్ట్ ఆఫ్ ప్లేయోమెట్రిక్ ఎక్సర్సైజెస్ ఆన్ షాట్ పుట్ పర్ఫామెన్స్ ఆన్ హై స్కూల్ బాయ్స్ ఆఫ్ ఖమ్మం డిస్ట్రిక్ట్ అనే అంశంలో ప్రొఫెసర్ డాక్టర్ మొయిజ్ అహ్మద్ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను పిహెచ్డీ




సాధించడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుభాష్ నగర్ ఇల్లందు పిడిగా విధులు నిర్వహిస్తున్న కె. రఘుకు డాక్టరేట్ రావడం పట్ల ప్రధానోపాధ్యాయులు ఎం. ఉమాశంకర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.

# ఘనంగా సీత్ల భవాని పండుగ..

ఇల్లందుటౌన్, జూలై 8, ప్రభాతవార్త:

తెలుగు రాష్ట్రాలలో బంజారా లు అత్యంత వైభవంగా జరుపుకునే సీత్ల భవాని పండుగను మంగళవారం మండలంలోని రాజీవ్ నగర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ పండుగ వ్యవసాయం సాగు చేసే ప్రారంభ దశలో ప్రారంభమవుతుందని, దీనిని ఆషాడం మాసంలో ఒక మంగళవారం రోజున జరుపుకోవడం ఆనవాయితిగా వస్తుంది. ఈ కార్యక్రమంలో స్వరూప, మంగలి, పింకీ, భీమ, నాగుల్ పాషా, తులసి రామ్, రవిబాబు, రాజా తదితరులు పాల్గొన్నారు.



# ఆషాడం మాస గోరింటాకు పండగ

ఇల్లందు,అర్బన్, జులై 8 ప్రభాతవార్త:



ఇల్లందు వై సి ఓ ఏ లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షురాలు శ్రీవాణి నేతృత్వంలో ఆషాడం మాస గోరింటాకు పండగ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా సేవ అధ్యక్షురాలు వి.రామ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవ



అధ్యక్షురాలు మాట్లాడుతూ, ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం మన సాంప్రదాయమని మహిళల సౌభాగ్యానికి, ఆరోగ్యానికి మంచిదని గోరింటాకును భావిస్తారు. ఇది మహిళల పండుగ అని గోరింటాకు పెట్టుకోవడం వల్ల శరీరంలోని వేడిని తగ్గిస్తుందని వర్షాల కాలంలో వచ్చే చర్మ సమస్యలు రాకుండా కాపాడుతుందని ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం వల్ల మహిళలకు అమ్మవారి అనుగ్రహం వస్తుందని మహిళలు నమ్ముతారు ఇది మహిళల సౌందర్యాన్ని పెంచడమే కాకుండా, సాంప్రదాయాలను, నమ్మకాలను తెలియజేస్తుందని అన్నారు.

# ఒకరోజు సమ్మెకు దూరంగా ఉండండి...

- విధులకు హాజరు కండి
- లక్ష్య సాధనలో సహకరించండి
- డైరెక్టర్(పి పి) కే.వెంకటేశ్వర్లు, డైరెక్టర్(పా) గౌతమ్ పొట్రు

కొత్తగూడెం ప్రభాతవార్త జూలై 8:



కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో జూలై9వ తేదీన దేశ వ్యాప్తముగా తలపెట్టిన ఒకరోజు సార్వత్రిక సమ్మెకు సింగరేణి ఉద్యోగులు దూరంగా ఉండాలని, బొగ్గు ఉత్పత్తి, రవాణా కొరకు ఎటువంటి ఆటంకం కలుగ కుండా చర్యలను తీసుకోవాలని డైరెక్టర్(పి పి) కే.వెంకటేశ్వర్లు, డైరెక్టర్(పా) గౌతమ్ పొట్రు మంగళవారం నాడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్నీ ఏరియాల జనరల్ మేనేజర్లతో సమీక్షను నిర్వహించారు. ఈ సంధర్భముగా డైరెక్టర్ లు సింగరేణి ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ... కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో జూలై 9వ తేదీన ఒకరోజు సమ్మెకు పిలుపునిస్తూ సింగరేణి కార్మికులు కూడా దీనిలో పాల్గొనాలని పిలుపునిచ్చాయి. కానీ గమనించాల్సిన విషయం ఏమిటంటే ఈ సమ్మె డిమాండ్లలో అత్యధికం సింగరేణి కార్మికులకు సంబంధించినవి కావు అని, సింగరేణి యాజమాన్యం తీర్చగలిగినవి కూడా కావు అని. సింగరేణి సంస్థ పరిధిలోని సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం కలదు అని తెలిపారు. ఇప్పటికే వివిధ కారణాల వలన ఈ ఆర్థిక సంవత్సరం లో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి మరియు ఓవర్ బర్డెన్ తొలగింపు లలో కొంత వెనకబడి ఉన్నామని, ఈ సమయంలో లక్ష్యసాధనకు



ప్రతిరోజు సాధించే ఉత్పత్తికూడా ఎంతో తోడ్పాటునందిస్తుందని అదే విధముగా నిరంతరాయముగా విద్యుత్ సరఫరా జరగడానికి మనం నిర్దేశించిన ఉత్పత్తి సాదిస్తూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు మనం ఒక్కరోజు సమ్మె చేస్తే సంస్థ నష్ట పోయే ఉత్పత్తి విలువ సుమారు రూ.76 కోట్లు ఉంటుంది అని అలాగే కార్మికులు సుమారు రూ.13.07కోట్ల వేతనాలు కోల్పోతారని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం 202425లో 69.01 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, 65.27 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా జరిగినది. లాభాల బోనస్, పిఎల్ఆర్ బోనస్లు ఉద్యోగులకు చెల్లించడం జరుగుతున్నది. వివిధ సంక్షేమ పథకాలను కూడా అమలు చేయడం జరుగుతున్నది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు (జులై 1 వ తేదీ) మనం 16.26 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించాం. ఈ ఆర్థిక సంవత్సర(202526) ఉత్పత్తి లక్ష్యమైన 72 మిలియన్ టన్నులకు గాను జూలై 1వ తేదీ వరకు 22.4 మాత్రమే ఉత్పత్తి సాధించాం అని తెలిపారు. కావున జూలై 9వ తేదీన తలపెట్టిన సార్వత్రిక సమ్మెకు దూరంగా ఉండి విధులకు హాజరయి 202526 ఆర్థిక సంవత్సర ఉత్పత్తి లక్ష్య సాధనకు కృషి చేయాలని ఈ సంధర్భముగా విజ్ఞప్తి చేశారు. అనంతరం అన్నీ ఏరియాల జనరల్ మేనేజర్లతో బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా కొరకు ఎటువంటి ఆటంకం కలుగ చర్యలను తీసుకోవాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డైరెక్టర్(పి పి) కే.వెంకటేశ్వర్లు, డైరెక్టర్(పా) గౌతమ్ పొట్రు తో పాటు జిఎం(పర్సనల్) ఐఆర్ పిఎం కవితా నాయుడు, జిఎం(సెక్యూరిటీ) సిహెచ్.లక్ష్మినారాయణ, అన్నీ ఏరియాల జనరల్ మేనేజర్లు, డిజిఎం (ఐఆర్ వింగ్) లు కే.అజయ్ కుమార్, వైవిఎల్ వరప్రసాద్, బి.రాజగోపాల్, ఎస్ఓ టు జిఎం సెక్యూరిటీ జే. వేణు మాధవ్సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సైన్ పాల్గొన్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ఘనంగా వైఎస్ఆర్ జయంతి..



ఇల్లందుటౌన్, జులై 8, ప్రభాతవార్త:

దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను మంగళవారం పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, జగదాంబ సెంటర్ లోని వైయస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్ మాట్లాడుతూ డాక్టర్ వైయస్ఆర్ పేదల పాలిట పెన్నిధి అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పేదలందరికీ ఇందిరమ్మ గృహాలు నిర్మించిన గొప్ప మహానుభావుడు అని కొనియాడారు. పేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీ అనే గొప్ప పథకాన్ని ప్రవేశపెట్టి ఎంతోమంది పేదలకు దేవుడయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో హరిహర క్షేత్ర ఆలయ కమిటీ చైర్మన్ గందే సదానందం, సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, మాజీ కౌన్సిలర్లు సయ్యద్ అజామ్, అంకెపాక నవీన్, నాయకులు యండి. జాఫర్, సుదర్శన్ కోరి, ఇమామ్, ఎల్ కృష్ణ. జెట్టి కిషోర్, వచ్చా వెంకన్న, ఎనగంటి శ్రీను, గుండంపల్లి సతీష్, పందిళ్ళ వెంకన్న, సాతెల్ల యాదగిరి, మల్లేశ్వరి, చెంచమ్మ, సలీమ్, కుమ్మరి కోటయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమ్మెకు సన్నద్ధమవుతున్న ఏఐటియుసి

ఇల్లందు,అర్బన్, జులై 8, ప్రభాతవార్త:




జూన్ 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కే సారయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై 9న కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిపిఐ, దాని అనుబంధ సంఘాలు సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. కార్పొరేట్ పెట్టుబడిదారుల ప్రయోజనాలు నెరవేచ్చేందుకు కార్మిక వ్యతిరేక 4 లేబర్ కొడ్లు తీసుకురావడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ పరిశ్రమల అమ్మకాలను నిలిపివేయాలని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, ఉపాధి కూలీలకు 200 రోజులు పని కల్పించి రోజుకు 600 రూపాయలు కూలి ఇవ్వాలని, రైతాంగం పని నుంచి అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు. జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో కష్టజీవులందరూ పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్,ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాస్, మండల కార్యదర్శి ఉడుత అయిలయ్య, బంధం నాగయ్య, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎఐవైఎఫ్ బృందం

అశ్వారావుపేట రూరల్, జ్యూలై 08 ప్రభాతవార్త:

అఖిల భారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో మంగళవారం అశ్వారావుపేట ప్రభుత్వాసుపత్రిని సందర్శించడం జరిగింది .ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ డి జాకీర్ మాట్లాడుతూ వేగంగా ప్రబలుతున్న సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది ఆమత్తంగా ఉండాలని సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కలిగిస్తూ గ్రామస్థాయిలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, పూర్తిస్థాయిలో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. రోగుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవాలని, పూర్తిస్థాయి మెడిసిన్ ను అందుబాటులో ఉండాలని అన్నారు. అదేవిధంగా అశ్వారావుపేట ప్రభుత్వాసుపత్రిలో రోజురోజుకు పెరుగుతున్న ఓపి పేషంట్లను చూడటానికి అదనంగా డాక్టర్లను, సిబ్బందిని నియమించాలని, రోగులకు అందించే ఆహారాన్ని కూడా అఖిల భారత



యువజన సమైక్య నాయకత్వం తిని చూసిందని పేషెంట్లకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నట్లు వారి ఈ విషయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం, సిపిఐ జిల్లా నాయకులు గన్నిన రామకృష్ణ, నూకవరపు విజయకాంత్, ముళ్ళగిరి సాయి, కలపాల రమేష్, తానికొండ బ్రహ్మయ్య, మహమ్మద్ మున్నా, వెంకట్, షేక్ జాన్ పాషా, రాజు, దూలం పోచయ్య , పి చెన్నారావు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఎమ్మెల్యే జారె సుడిగాలి పర్యటన

- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం
- అభిమానుల సమక్షంలో కేక్ కటింగ్
- మొక్కలు నాటిన ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేట రూరల్, జ్యూలై 08 ప్రభాతవార్త:



స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మంగళవారం అశ్వారావుపేట మండలంలో సుడిగాలి పర్యటన చేసి పలు గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామాలలో కొత్తగా నిర్మించిన సిసిరోడ్లు, గ్రామ పంచాయతీ భవనం, పాఠశాలలో అదనపు తరగతి గదులలను జారె రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. అభివృద్దే లక్ష్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారు. అదే విధంగా ఎమ్మెల్యే తన పుట్టినరోజు



సందర్భంగా ఆయా గ్రామాలలో వనమహోత్సవ కార్యక్రమాలు నిర్వహించి పాఠశాల ఆవరణల్లో విద్యార్థులతో కలిసి పలు రకాల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పచ్చదనంతో కూడిన గ్రామీణ వాతావరణం మన ఆరోగ్యానికి భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పెంచాలని పిలుపునిచ్చారు. అనంతరం కుడుములపాడు ప్రభుత్వ పాఠశాలలో విద్యాభివృద్ధికి నేను సైతం చేయూత కార్యక్రమంలో భాగంగా అశ్వారావుపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, బూట్లు తదితర అవసరమైన విద్యా సామగ్రి పంపిణీ చేశారు. వేదాంతపురం గ్రామంలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రామకృష్ణ, పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ప్రదీప్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్, ఇజిఎస్ ఎపిఓ కే రామచంద్రరావు, ఆర్ఐ కృష్ణ, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కోయకట్టు గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు కోసం పరిశీలించిన ఎంఈఓ

పాల్వంచ టౌన్, జూలై 8 ప్రభాతవార్త:

పాల్వంచ మండలంలోని అటవీ ప్రాంతంలో గల కోయ గట్టు గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ప్రభుత్వం మంజూరు చేసింది. దీనికి సంబంధించి ఆ గ్రామాన్ని మంగళవారం మండల విద్యాశాఖ అధికారి శ్రీరామ్ మూర్తి ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో పాఠశాలలు ఎక్కడ ఏర్పాటు చేయాలనే దానిపై గ్రామస్తులతో కలిసి గ్రామం మొత్తం కలియ తిరిగారు. గ్రామంలో ఎక్కడ పక్కా ఇల్లు లేకపోవడంతో తాత్కాలికంగా గ్రామస్తులు ఏర్పాటు చేసుకున్న ఒక పూరిపాకను పరిశీలించారు. గ్రామస్తులు ఏర్పాటు చేసుకున్న పూరిపాకలోనే ప్రస్తుతానికి తాత్కాలికంగా పాఠశాలను ఓపెన్ చేసే విధంగా గ్రామస్తులతో మాట్లాడారు. ఆ పాకను శుభ్రం చేసి సిద్ధంగా ఉంచాలని



ఎంఈఓ గ్రామస్తులకు సూచించారు. వారంలోపు మంజూరైన ఈ పాఠశాలకు ఉపాధ్యాయుడిని కేటాయించి పాఠశాలను ప్రభుత్వ ఉన్నతాధికారుల సమక్షంలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు ఎంఈఓ తెలిపారు. ఎంఈఓ తో పాటు సిఆర్పి శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుధాకర్, రమేష్ బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన ఛత్రపతి మహారాజ్ సేవా సంఘం కృషి

- 52 మందికి దిగ్విజయంగా కంటి ఆపరేషన్లు..
- నిర్వాహకులను అభినందించిన 3టౌన్ సీఐ శివ ప్రసాద్

కొత్తగూడెం టౌన్ జూలై 8 ప్రభాతవార్త:

నిరుపేదల కోసం హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి 52 మందిని హైదరాబాద్ కు తరలించి కంటి ఆపరేషన్లు చేయించడం అభినందనీయమని 3టౌన్ సీఐ శివప్రసాద్ ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘం నిర్వాహకులకు ప్రశంసలు తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 52 మందికి కంటి ఆపరేషన్ అవసరమని గుర్తించి వారికి హైదరాబాద్ లో కంటి ఆపరేషన్ లు నిర్వహించారు. వారికి సీఐ శివప్రసాద్ చేతుల మీదుగా పళ్ళు ఫలహారాలు అందించి కొద్ది రోజుల పాటు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇలాంటి క్యాంపులు మరిన్ని నిర్వహించాలని సీఐ ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవ సంఘం రేఖ రాజశేఖర్, పెద్దిరెడ్డి గోపి, గునిగంటి చందర్, నమ్మి జగదీష్, ఏమునూరి శివ,సుంకు కనకరాజు, తెలంగాణ సురేష్, అత్తులూరి అరుణ్, వనమాల సుదర్శన్, నారాయణ సింగ్ ఠాకూర్ , దామర్ల కరుణాకర్, ఈర్ల శ్యామ్,ఉరుగొండ కిషోర్, కుసుమ నవీన్, కపిల్ రాజు,దారా రమేష్,కనకం నవీన్,అడపా నవీన్ తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా బసవ ఆంజనేయులు 13వ వర్ధంతి

దమ్మపేట, జ్యూలై 08 ప్రభాతవార్త:



సిపిఎం నాయకులు, అమరజీవి, కామ్రేడ్ బసవ ఆంజనేయులు 13వ వర్ధంతిని మండల పరిధిలోని ముష్టిబండలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు స్మారక స్థూపం వద్ద పార్టీ జెండాను మండల పార్టీ సీనియర్ నాయకులు దొడ్డ లక్ష్మీనారాయణ ఎగురవేయగా చిత్రపటానికి మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు మోరం పూడి శ్రీనివాసరావు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ముష్టిబండ గ్రామ శాఖ కార్యదర్శి, మండల కమిటీ సభ్యులు కొలికిపోగు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో వక్తలుగా దొడ్డ లక్ష్మీనారాయణ, మొరంపూడి శ్రీనివాసరావులు మాట్లాడారు. ఆంజనేయులు ఆనాటి జమీందారుల, పెత్తందారుల ఆగడాలకు వ్యతిరేకంగా పేద ప్రజల తరఫున, వ్యవసాయ కార్మికులు, రైతులు తరఫున వారి సమస్యలపై ఎర్రజెండా ఎత్తి మిలిటెంట్ పోరాటాలు నిర్వహించారు. ఈ ప్రాంతంలో సిపిఎం పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు అని ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొలికి పోగు పెద్ద వెంకటేశ్వరరావు, లక్ష్మీనారాయణ, కె లచ్చన్న, నారపోగు అనిల్ కుమార్, మురహరి రఘు, సిహెచ్ బ్రహ్మయ్య, గొల్ల నాని, ఆంజనేయులు కుటుంబ సభ్యులు బసవ తదితరులు పాల్గొన్నారు.

# తన పుట్టినరోజును హరితోత్సవంగా మార్చిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట, జ్యూలై 08 ప్రభాతవార్త:



అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తన పుట్టినరోజును హరితోత్సవంగా మార్చారు. మండల పరిధిలోని గండుగులపల్లి క్యాంప్ కార్యాలయంలో జారె ఆదినారాయణ జన్మదినాన్ని నియోజకవర్గ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అయితే ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలను హంగు ఆర్భాటాలతో జరుపుకోకుండా పర్యావరణ పరిరక్షణ పట్ల తన నిబద్ధతను తెలియజేస్తూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా మొదటిగా వారి చేతులతో గండుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు వివిధ రకాల పండ్ల మొక్కలు నాటారు. అనంతరం దమ్మపేట మండల కేంద్రంలో దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి జారె పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## వైరాలో వైఎస్ఆర్ జయంతి వేడుకలు

వైరా, జులై 08, ప్రభాతవార్త:

వైరాలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతి వేడుకలను వైరా పట్టణ రాజశేఖర్‌రెడ్డి అభిమాన సంఘం బాధ్యులు పర్సా రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రింగు రోడ్డు వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైరా మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ మాట్లాడుతూ స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి ప్రతి పేదవాడి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్సా రవి, దార్న రాజశేఖర్, మిట్టపల్లి నాగి, పర్సా పిచ్చయ్య, మోహన్‌రెడ్డి ఇజ్జగాని సత్యం, పర్సా శ్రీను, గున్నాల సురేష్, దార్న వెంకటేశ్వర్లు, మోదుగు లక్ష్మయ్య, చెరుకూరి కిరణ్, దేవళ్ళ దినేష్, షేక్ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.






కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## ప్రజల హక్కుల కోసమే పార్టీ ఆవిర్భావం

- మతోన్మాద రాజకీయ పార్టీల పట్ల అప్రమత్తంగా ఉండండి
- పార్టీ అభివృద్ధికి కృషి చేయండి
- పదవులు కాదు పనితనమే ప్రధానం
- డిసెంబర్ 26న జాతీయ మహాసభ

కారేపల్లి జూలై 8 ప్రభాతవార్త :

ప్రజల హక్కుల పరిరక్షణ కోసమే పార్టీ ఆవిర్భవించిందని మతోన్మాద రాజకీయా పార్టీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలుపుతూ పార్టీ 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా డిసెంబర్ 26వ తేదీన ఖమ్మంలో జాతీయ మహాసభ నిర్వహిస్తామని రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు సింగరేణి మండలం మాదారం గ్రామంలో సిపిఐ పార్టీ మండల 17వ మహాసభ బట్టు సంగయ్య అధ్యక్షతన నిర్వహించారు. మహాసభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎంపీల లాంటి పదవులు లేకపోయినా పేదవాడి తరఫున పోరాడేది కమ్యూనిస్టులేనని ప్రజలలో భావన వచ్చిందన్నారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు ప్రజలు మా తరఫున కమ్యూనిస్టులు మాట్లాడాలని ప్రజలలో ఆలోచన వచ్చింది అన్నారు. కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేసే క్రమంలో ఈ మహాసభలు నిర్వహిస్తున్నామని అన్నారు. నాల్గవ తెలంగాణ మహాసభ ఆగస్టు 19న మేడ్చెర్లలో నాలుగు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆల్ ఇండియా మహాసభ చండీగర్లో జరుగుతుందన్నారు.100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జాతీయస్థాయి మహాసభ ఈ సంవత్సరం డిసెంబర్ 26న ఖమ్మం ప్రధాన కేంద్రంలో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పేద ప్రజల పోరాటాలకు నాయకత్వం వహించేదే కమ్యూనిస్టు పార్టీలు అన్నారు అటువంటి కమ్యూనిస్టు పార్టీలను లేకుండా చేయాలని చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు అమాయక ఆదివాసీలను ఆపరేషన్ కాగారి పేరుతో ఎన్కౌంటర్లు చేయటం దారుణం అన్నారు తక్షణమే మావోయిస్టులతో చర్చలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు కమ్యూనిస్టు పార్టీలను విచ్ఛిన్నం చేయటం ఎవరి తరం కాదన్నారు ప్రజలు ఐక్యంగా ఎర్రజెండా నాయకత్వంలో పోరాటాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు1925 సంవత్సరంలో పార్టీ ఆవిర్భవించినప్పటి నుంచి ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా ప్రజా సమస్యల ఎజెండాగా పనిచేస్తుందని తెలిపారు. రాచరికం అంతరించిన క్రమంలో ప్రజాస్వామ్య




వ్యవస్థ వచ్చినప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమేనని అన్నారు. శ్రమ దోపిడిని అంతమొందించే క్రమంలో సమ సమాజ స్థాపన కోసం కమ్యూనిజం ఏర్పడిందని తెలిపారు. హిందూ మతాన్ని అడ్డం పెట్టుకొని బిజెపి మతతత్వాన్ని పోషిస్తూ అరాచక పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. పార్టీలో ఉంటూ పార్టీని బెదిరించే వారికి సముచిత స్థానం లేదని గుర్తుంచుకోవాలని సూచించారు. పదవులు వస్తుంటాయి పోతుంటాయి కానీ మనం చేసిన పనులే జనం గుర్తుపెట్టుకుంటారని తెలిపారు. సిపిఐ జిల్లా పార్టీ కార్యదర్శి భాగం హిమవంత రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సిపిఐ పార్టీకి బలమైన కేడర్ ఉందని స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తా చూపాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. ఎన్నికల సమయంలో పొత్తుల కనుగుణంగా వైరా నియోజకవర్గంలో 25 వేలకు పైగా ఓట్లు మిత్రపక్షమైన కాంగ్రెస్ పార్టీకి వెళ్లాయని గుర్తుంచుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో పార్టీకి చెందిన వారికి కూడా ఇళ్ల కేటాయింపులు జరగాలని అన్నారు.హిందుత్వ ముసుగులో దేశం అభివృద్ధికి దూరమవుతుందని అన్నారు రైతు కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చి ఆ వర్గాలను విచ్ఛిన్నం చేసే కుట్ర జరుగుతుందన్నారు ఇప్పటికే దేశంలో నాలుగు లేబర్ కోడ్ తీసుకుని వచ్చి వాటిని అమలు చేసే ప్రయత్నం జరుగుతుందని కార్మికులు కార్మిక వర్గం వారి కనీస హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని అందుకు వ్యతిరేకంగా జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు అనంతరం 47 మందితో కారేపల్లి మండల నూతన కౌన్సిల్ ఎన్నుకున్నారు 17 మందితో నూతన కార్యవర్గం ఎన్నికయింది నూతన మండల కార్యదర్శిగా పాపినేని సత్యనారాయణ సహాయ కార్యదర్శులుగా బానోతు దళ్ సింగ్ చెన్నం శెట్టి బూసయ్య ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ ఇన్చార్జి ఎర్ర బాబు సీతామహాలక్ష్మి రావి రామకృష్ణ ఉంగరాల సుధాకర్ బట్టు సంగయ్య సెన్నంశెట్టి భూషయ్య ఉంగరాల సుధాకర్ దల్ సింగ్ ఏఐటియుసి నాయకులు బి వీరు నాయక్ కొల్లి వీరయ్య పాపిని సత్యనారాయణ రాయల్ రామారావు పోతన బోయిన సహదేవ్ పి రవి తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియాపై క్షేత్ర ప్రదర్శన

తల్లాడ, జులై 08, ప్రభాతవార్త :



మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో సత్తుపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు వి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నానో యూరియాపై మంగళవారం క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నానో యూరియా వాడకం వలన మొక్కకు పోషకాలు ఎక్కువ మోతాదులో అందుతాయని, నానో యూరియా వాడకం వలన ఖర్చు తక్కువగాను, పర్యావరన కాలుష్యం తక్కువగా ఉంటుందని రైతులకు వివరించారు. యూరియాతో పోల్చుకుంటే నానో యూరియా పోషక వినియోగ సామర్థ్యం ఎక్కువగా ఉంటుందని, అలాగే అన్ని రకాల సూక్ష్మ పోషకాలు మొక్కకి అందుబాటులోకి వస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎండి. తాజుద్దీన్, ఏఈఓ హసీనా, ఇఫ్కో డీలర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## తల్లాడలో ఘనంగా వైఎస్ జయంతి వేడుకలు

తల్లాడ, జులై 08, ప్రభాతవార్త




దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్‌ను కట్ చేసి, వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. అన్నారుగూడెంలో తుమ్మలపల్లి రమేష్, షేక్ పాషా ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దగ్గుల రఘుపతిరెడ్డి, కటికి కిరణ్‌కుమార్, శ్రీనివాసరెడ్డి, మూకర ప్రసాద్, వారాల అజయ్, భూక్యా అంజయ్య, షేక్ జమాల్, బి. రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జనం గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానాయకుడు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి

- జయంతి కార్యక్రమంలో మేకల మల్లిబాబు యాదవ్

కామేపల్లి, జూలై 8 ప్రభాతవార్త:

రాజకీయాలకు అతీతంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించి జనం గుండెల్లో మ హా నేతగా చిరస్థాయిగా నిలి చిపోయిన మహానుభావుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మాజీ జెడ్పిటిసి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యా దవ్ అన్నారు.దివంగత మాజీ సీఎం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ,జయంతిని కామేప ల్లి మండలం పండితాపురం గ్రా మంలో మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘ నంగా నిర్వహించారు.ఈ సంద ర్భంగా పండితాపురం బస్టాండ్ సెంటర్ లో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మల్లి బాబు యాద వ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫత్తే మహమ్మద్ పూలమా లలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు.కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భం గా మల్లిబాబు యాదవ్ మాట్లా డుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలించిన కాలం స్వర్ణయు గముగా నిలిచిపోయిందని, వారు ప్రవేశపెట్టిన పథకాలు దేశ చరిత్రలో అంతకుముందు ఎవరు ప్రారంభించలేదని,108 104,ఆరోగ్యశ్రీ, పేద విద్యార్థు లకు ఫీజు రియంబర్స్మెంట్, రై తులకు ఉచిత విద్యుత్తు,రూ పాయికి కిలో బియ్యం,ఇందిర మ్మ ఇండ్లపథకం, జలయజ్ఞం కార్యక్రమంలో 86 ప్రాజెక్టుల నిర్మాణం లాంటి సంక్షేమ పథ కాలు ఈ దేశానికి స్ఫూర్తిగా నిలిచిపోయాయని,ఆ పథకాల ను దేశమంతటా కాంగ్రెస్ ఇత ర రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా కొనసాగించడం జరిగిం



దని మల్లి బాబు యాదవ్ తెలిపారు.2003 వరకు వరుస ఓటములతో ఉన్న కాంగ్రెస్ పార్టీని ఎండలను సైతం లెక్కచేయకుండా దాదాపు 1600 కిలోమీటర్లు పాదయాత్ర చేసి, కరువుతో అల్లాడుతున్న ప్రజలను,నిరుద్యోగ వ్యవస్థను, విద్యుత్ సమస్యతో అల్లాడు తున్న రైతులను,డబ్బులు లేక ఉన్నత చదువు చదవలేని వి ద్యార్థులను,ఉండటానికి ఇల్లు లేని నిరుపేదలను చూసి చలిం చి పోయిన ఆ మహానుభావు డు కాంగ్రెస్ పార్టీకి తాను ఒక్క డే అంతా అయి కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో కేంద్రంలో, వరుసగా రెండుసార్లు గెలిపించి ప్రజలకు ఇచ్చిన మాటను తప్పకుండా అధికారంలోకి వచ్చిన తక్షణ మే రైతులకు ఉచిత విద్యుత్తు ఫైల్ పై సంతకం పెట్టిన జన హృదయనేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని గుర్తు చేశారు.వైయస్సా ర్ పాలన కు ముందు ఏడు సంవత్సరాల పాటు వర్షాలు లేక కరువు కాటకాలతో అల్లాడిపోయిన మన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజన్న కాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పండి రైతులు కూలీలు సంతోషంగా జీవించారని తెలిపారు.

## బిఎల్‌వో శిక్షణా తరగతులు

వైరా, జులై 08, ప్రభాతవార్త:



వైరా మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు శిక్షణ కార్యక్రమం కాంట్రాక్ట్ చేయడం జరిగిందని వైరా తహశీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో బూత్ లెవెల్ అధికారులు అనుసరించాల్సిన విధి విధానాలు దానికి సంబంధించిన సూచనలు, సలహాలు ఈ ట్రైనింగ్ కార్యక్రమంలో ఇవ్వడం జరిగిందని తహశీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిటి పాగి లాల్, ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముని్సపల్ కార్మికులు కష్ట సుఖాల్లో తోడుగా ఉంటాం...

**- పారిశుధ్య కార్మికులతో కలిసి సహాపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే దంపతులు**

*సత్తుపల్లి జూలై 8 ప్రభాతవార్త :*





ఇళ్లలోని ప్రజలు నిద్ర లేవక ముందే తెల్లవారుజామునే వీధులన్నీ శుభ్రం చేసి ఆరోగ్యవంతంగా ఉంచుతున్న పట్టణంలోని ముని్సపల్ కార్మికుల కష్ట సుఖాల్లో ఎల్లవేళలా వారికితోడుగా ఉంటామని రాష్ట్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు ముని్సపల్ కార్మికులకుభరోసా ఇచ్చారు. మాజీ ముఖ్య మంత్రి, స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమాని కమల్ పాషా ఆధ్వర్యంలో మంగళవారం ముని్సపల్ ఆఫీస్ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమం లో పాల్గొని, ముని్సపల్ పారిశుధ్య కార్మికులతో కలిసి ఎమ్మెల్యే దంపతులు సహపంక్తి భోజనం చేశారు. అనంతరంపారిశుధ్య కార్మికులతో కాసేపు సరదాగా వారితో గడుపుతూ, వారి సమస్యలను ఎమ్మెల్యే దంపతులు అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య కార్మికులు రోజు చేసే శ్రమ వల్లనే మనం అందరం ఈ ముని్సపల్ పట్టణంలో ఆరోగ్యంగా, పరిశుభ్రంగా ఉండగలుగుతున్నాము అని తెలిపారు. మనం ఎవ్వరం నిద్ర లేవక ముందే పారిశుధ్య కార్మికులు తెల్లవారుజాము నుండే వారి పనులు మొదలు పెడతారు అని తెలిపారు. వారి జీతబత్యాలు విషయంలో పెరిగే విధంగా తగు ప్రణాళిక లు, చర్యలు తీసుకుంటాము అని కార్మికులకు ఎమ్మెల్యే దంపతులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ముని్సపల్ కమిషనర్ కె నరసింహ, సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాజీ ముని్సపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, కమల్ పాషా, పింగళి శామ్యూల్, పార్టీ నాయకులు, ముని్సపల్ కార్మికులు, ఉద్యోగులు,హాజరైయ్యారు.




# మహిళలను కోటీశ్వరులను చేయటమే ప్రభుత్వ ధ్యేయం...

**- ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో ఎమ్మెల్యే**

*సత్తుపల్లి జూలై 8 ప్రభాతవార్త :*



ఇందిరమ్మ రాజ్యంలో రాష్ట్రంలో మహిళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారని రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ,సత్తుపల్లి మండలం మహిళా సమఖ్య, ఆధ్వర్యంలో మంగళవారం ఐకెపి సెంటర్ లో జరిగిన కార్యక్రమం లో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హాజరై పై విధంగా అన్నారు. ఈ భూ ప్రపంచంలో మహిళలను మించిన శక్తి లేదని, భూదేవికి మించిన సహనం, ఓపిక, ఏ శక్తికి లేదనిఇందిరా మహిళా శక్తి సంబరాల్లో మహిళలను ఉద్దేశించి ఎమ్మెల్యే రాగమయి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల కోసం ప్రత్యేకంగా వడ్డీ లేని డ్వాక్రా రుణాలు అందించి,ఈ తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళల లనుకోటీశ్వరులు చేయటమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి అన్నారు. డ్వాక్రా రుణాలను తీసుకున్న వారికి నచ్చిన విధంగా, మార్కెట్ అనుసారం ఒక యూనిట్ ఏర్పాటు చేసుకొని ఎవరి కాళ్ళ మీద వారు కష్టపడి నిజాయితీగా వ్యాపారం చేసుకుంటూ వారి కుటుంబ సభ్యులకు సంతోషంగా ఆర్థికంగా ఎదగాలని మహిళలకు ఎమ్మెల్యే సూచించారు. గ్రామాల్లో గ్రామ దీపికల కష్టం ఎంతో ఉంటుందని వారిని ప్రత్యేకంగా ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమం లో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, తహసీల్దార్ పున్నం సత్యనారాయణ, డిప్యూటీ తాసిల్దార్ శివకుమార్,ఎంఈఓ రాజేశ్వరరావు, అంగన్వాడి పిఓ మెహర్ ఉన్నిసా బేగం, ఆర్ ఐ లు జాన్వియా, హరిప్రసాద్ , మాజీ ముని్సపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, పార్టీ నాయకులు గాదే చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు, ఏ పి ఎం, సీసీలు, గ్రామదీపికలు, అధికారులు అన అధికారులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

*సత్తుపల్లి జూలై 8 ప్రభాతవార్త:*



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,దివంగత నేత, అపర భగీరథుడు,స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా సత్తుపల్లి పట్టణంలోని ఆ మహానియుడి విగ్రహానికి రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు హాజరై వైయస్ రాజశేఖర్ రెడ్డి గ్రహానికి పూలమాలవేసి,నివాళులర్పించి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి గా బడుగు బలహీన వర్గాల పేదలకు ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని నేటికీ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఎమ్మెల్యే దంపతులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏం సి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నారాయణవారపు శ్రీనివాస్, మండల, పట్టణ, పార్టీ అధ్యక్షులు శివ వేణు, గాది చెన్నారావు, మాజీముని్సపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజల రాణి, డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, మలిరెడ్డి మురళిరెడ్డి, కమల్ పాషా, పింగళి శామ్యూల్, వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

# అమ్మ పేరుతో ఒక మొక్క నాటండి...

**- పర్యావరణాన్ని రక్షించండి...**

**- బిజెపి నేత నంబూరి**

*సత్తుపల్లి జూలై 8 ప్రభాతవార్త :*



భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుమేరకు అమ్మ పేరుతో ప్రతి ఒక్కళ్ళు ఒక మొక్క నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని బిజెపి ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని రక్షించడం కోసం ప్రధాని పిలుపు మేరకు మంగళవారం సత్తుపల్లి పట్టణం లో 9 వార్డు లో ఆ పార్టీ అధ్యక్షుడు బానోజ్ విజయ్ ఆధ్వర్యంలో నంబూరి రామలింగేశ్వర రావు మొక్కనాటడం జరిగింది. ఈ సందర్భంగా నంబూరు రామలింగేశ్వరరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుతో అమ్మ పేరుతో ప్రతి ఒక్కళ్ళు ఒక మొక్క నాటితే 150 కోట్ల మొక్కలు ఈ దేశానికి అందించిన వాళ్ళు అవుతా అన్నారు. ప్రపంచం దేశాల అన్నిట్లోనూ అంటే భారతదేశం ఆకుపచ్చ వర్ణంలోకి వస్తుందని పర్యావరణం వృద్ధి చెందుతుందని ఆక్సిజన్ సమృద్ధిగా ఉత్పత్తి అవుతుందని తద్వారా పొల్యూషన్ తగ్గించడానికి దోహదపడుతుందని నంబూరి అన్నారు. ప్రధాని పిలుపును ప్రతి ఒక్కళ్ళు తమ విధిగా వారి ఇంటి వద్ద ఒక మొక్క అమ్మ పేరుతో నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సాలి శివకృష్ణ,పట్టణ ప్రధాన కార్యదర్శి మంద శివ యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్, కౌన్సిల్ సభ్యులు మట్టా ప్రసాద్,మాజీ మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాసరావు,సోషల్ మీడియా కన్వీనర్ మెరుగు శేషగిరిరావు,చీకటి వసంతరావు, ఈడ గణేష్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్డీఓ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

*కల్లూరు, జులై 08, ప్రభాతవార్త*



కల్లూరు ఆర్డిఓ కార్యాలయాన్ని ఖమ్మం అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి భూభారతిపై పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టంను రైతులకు అందుబాటులో ఉండేలా ప్రవేశపెట్టిన పథకం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డిఓ కార్యాలయంలో రాజేంద్రగౌడ్తో పాటు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో “తల్లి పేరు మీద ఒక మొక్క నాటడం” కార్యక్రమం

*పెనుబల్లి, జూలై 08, ప్రభాతవార్త:*

పర్యావరణాన్ని పరిరక్షించేందుకు భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు “తల్లి పేరు మీద ఒక మొక్క నాటడం” అనే కార్యక్రమంలో భాగంగా బిజెపి పెనుబల్లి మండల అధ్యక్షులు బొర్రా నరసింహారావు ఆధ్వర్యంలో పెనుబల్లి మండలం మండాలపాడు గ్రామం లో మంగళవారం యూపిఎస్ పాఠశాలలో ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరావు వివిధ రకాలైన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నంబూరు రామలింగేశ్వరరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుతో అమ్మ పేరుతో ప్రతి ఒక్కళ్ళు ఒక మొక్క నాటితే 150 కోట్ల మొక్కలు ఈ దేశానికి అందించిన వాళ్ళు అవుతారు అని, ప్రపంచం దేశాలన్నిట్లోనూ అంటే భారతదేశం ఆకుపచ్చ వర్ణంలోకి వస్తుందని, పర్యావరణం వృద్ధి చెందుతుందని, ఆక్సిజన్ సమృద్ధిగా ఉత్పత్తి అవుతుందని, తద్వారా పొల్యూషన్ తగ్గించడానికి దోహదపడుతుందని అన్నారు. కావున దయచేసి ప్రతి ఒక్కరు విధిగా వారి ఇంటి వద్ద ఒక మొక్క అమ్మ పేరుతో నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోజిల్లా అధికార ప్రతినిధి పడిగల మధు సూదన్, యూపిఎస్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వడ్లమూడి సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శిలు ఒరుగంటి రాము, నాగరాజు, ఉపాధ్యక్షులు భవానీ శంకర్, కొనకాల వెంకట స్వామి, బిసి మోర్చా మండల అధ్యక్షులు చెక్కిలాలా మ్యాంగేశ్వరావు, కార్యదర్శి కోటా సుధాకర్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు పేర్ల మహేష్,



సోషల్ మీడియా కన్వీనర్ కాటిని శివ కృష్ణ, ఒరుగంటి శివ, నాగరాజు, కార్యకర్తలు, పాఠశాల పిల్లలు తది తరులు పాల్గొన్నారు.

# జన హృదయ నేత వైయస్సార్

**- జిల్లా కాంగ్రెస్ నాయకుడు రావెళ్ళ కృష్ణారావు వెల్లడి**

నేలకొండపల్లి, జూలై 8 ప్రభాతవార్త :

నిరంతరం ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేసిన జన హృదయ నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని జిల్లా కాంగ్రెస్ నాయకుడు రావెళ్ళ కృష్ణారావు వెల్లడించారు. మంగళవారం ముఠాపురం గ్రామం నందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, దివంగత కాంగ్రెస్ నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. బర్త్ డే కేక్ ను ఆయన కట్ చేసి అందరికీ పంచారు. ఈ సందర్భంగా రావెళ్ళ కృష్ణారావు మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యం కోసం ఆరోగ్యశ్రీ పథకాన్ని ఏర్పాటు చేసిన రూపశిల్పి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఆయన అన్నారు. 108, 104 ద్వారా అనేక మంది ప్రజలకు విస్తృతంగా సేవలందించిన గొప్ప నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని ఆయన అన్నారు.నిరుపేదలకు రూ.1కే రేషన్ బియ్యం, రైతులకు ఉచిత కరెంటు,



మహిళలకు అభయ హస్తం, పావలా వడ్డీ రుణాలు, విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ ,పేదవారికి ఇందిరమ్మ ఇళ్ళు, బడుగు, బలహీన వర్గాలకు అభివృద్ధి ప్రదాత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని ఆయన ఘనంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు నెల్లూరు భద్రయ్య, ముఠాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాసరావు, లిఫ్ట్ చైర్మన్ చావా కృష్ణమూర్తి, కాంగ్రెస్ నాయకులు భూక్య లక్ష్మణ్, గుగులోతు చంటి, బెల్లం కృష్ణమూర్తి, చావా కోటయ్య, ఏలూరి కోటేశ్వరరావు, భాగం హనుమంతరావు, భాగం ప్రభాకర్ రావు, గ్రామ ప్రముఖులు చావా మురళి, చావా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సేవ చేయటం ఎంతో మహద్భాగ్యం

**- నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి**

నేలకొండపల్లి, జూలై 8 ప్రభాతవార్త:

పేద ప్రజలకు సేవ చేయటం ఎంతో మహద్భాగ్యం అని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. ప్రతి ఒక్కరు సమాజంలోని పేదవారికి తమ వంతు సహాయ, సహకారాలు అందించాలని ఆయన చెప్పారు. మంగళవారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు, వాసవి క్లబ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా డిస్టిక్ ఆఫీసర్ రేగూరి వాసవి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. బర్త్ డే కేకు ను కట్ చేసారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు నిత్యవసర సరుకులను ఆయన పంపిణీ చేసారు. అనంతరం, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో వాసవి క్లబ్ గ్రేటర్ నేలకొండపల్లి అధ్యక్షులు డాక్టర్ నాగుబండి



శ్రీనివాస రావు, వనిత భక్త రామదాసు నేలకొండపల్లి అధ్యక్షురాలు కొత్త నవ్య, 20 23 నేలకొండపల్లి అధ్యక్షులు బోనగిరి రామశేషయ్య ఆధ్వర్యంలో నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు 300 లాంగ్ నోట్ బుక్స్, చాక్లెట్స్ ను రేగూరి వాసవి చేతుల మీదగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ రేగురి హనుమంతరావు, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్చార్జ్ గోవిందరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు బొడ్డు బొందయ్య, రాయపూడి నవీన్, వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, దోసపాటి చంద్రశేఖర్, జెర్రిపోతుల సత్యనారాయణ, గెల్లా జగన్మోహన్రావు, వాసవి క్లబ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్సార్ జన్మదినోత్సవ వేడుకలు

**- ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ నేతలు**

నేలకొండపల్లి, జూలై 8 ప్రభాతవార్త :

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత కాంగ్రెస్ మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జన్మదినోత్సవ వేడుకలు మంగళవారం నేలకొండపల్లి నందు రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అలాగే నేలకొండపల్లి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగూరి వాసవి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పిఎస్ఆర్ సెంటర్ నందు దివంగత మహానేత వైఎస్సార్ చిత్రపటానికి పలువురు కాంగ్రెస్ నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ముఖ్య నాయకులు మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్, రైతులకు రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలను అమలు చేసిన గొప్ప నాయకుడు వైఎస్సార్ అని వారు కొనియాడారు. వైయస్సార్ మృతి చెందినా తెలుగు ప్రజల గుండెల్లో ఎల్లప్పుడూ చిరస్థాయిగా నిలిచి ఉంటారని వారు తెలిపారు. రాజశేఖర్ రెడ్డి గారి ఆశయాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ శ్రేణులు ముందుకు నడవాలని వారు కోరారు. ఈ సందర్భంగా పేదలకు పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసా యమార్కెట్ కమిటీ చైర్మన్



వెన్నపూసల సీతారాములు, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు, జిల్లా మండల కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, జెర్రిపోతుల సత్యనారాయణ, మామిడి వెంకన్న, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, దోసపాటి చంద్రశేఖర్, కుక్కల హనుమంతరావు, రేగూరి హనుమంతరావు, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, గుడిబోయిన వెంకటేశ్వర్లు, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు రేగూరి వాసవి, గేల్లా జగన్మోహన్ రావు, కడియాల నరేష్, సూరేపల్లి రవి, నేలకొండపల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు యడవెల్లి నాగరాజు, నేలకొండపల్లి ఎస్టీ సెల్ అధ్యక్షుడు ధరావత్ రాధాకృష్ణ, చిలకల సీతారామమ్మ, రాయపూడి నారాయణరావు, షేక్ . సుభాన్ మియ, అయ్యప్ప, సీతారాంసింగ్, రాయపూడి రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్**

నేలకొండపల్లి, జూలై 8 ప్రభాతవార్త :

భారత కమ్యూనిస్ట్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్ వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి లోని కర్నాటి కృష్ణయ్య భవనం నందు మండల సహాయ కార్యదర్శి మాలోతు అయోధ్య అద్యక్షతన సిపిఐ మండల కౌన్సిల్ సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో కర్నాటి భానుప్రసాద్ మాట్లాడుతూ మండలం లోని అన్ని గ్రామలలో పార్టీ కొత్త శాఖలను ఏర్పాటు చేసేటట్లుగా బాధ్యతలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈనెల 19, 20వ తేదీలలోమధిర పట్టణం నందు సీపీఐ జిల్లా మహాసభలు జరుగానున్నాయని, కౌన్సిల్ సభ్యులు ప్రతి ఒక్కరు ఈ మహాసభలో పాల్గొన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, కౌన్సిల్ సభ్యులు కర్నాటి నళినిరాణి, రాయల మాధవ రావు, ఆలేటి మహేష్, పాలపాటి అశోక్, మేకల పుల్లయ్య, కాశబోయిన అయోధ్య, అనంతు పుల్లయ్య, తమ్మిశెట్టి మమత, శ్రీమతి, గుగులోతు వేంకటేశ్వర్లు, భూక్యా రాములు,యలగాల వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.






# ప్రజా ఉద్యమాలకు నాంది ప్రజా కళలే

**- కళలు బ్రతికితేనే బతుకు భద్రం**

**- ప్రజానాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల సదానంద్ వెల్లడి**



నేలకొండపల్లి, జూలై 8 ప్రభాతవార్త:

పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిపే ఉద్యమాలకు ప్రేరణ, నాంది ప్రజా కళలేనని ప్రజానాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల సదానంద్ వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి లోని సిపియం పార్టీ కార్యాలయం నందు ప్రజానాట్య మండలి నేలకొండపల్లి మండల మహాసభ సంఘం అధ్యక్షులు డేగల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పిఎన్ఎం జెండాను సంఘం పాలేరు డివిజన్ ప్రధాన కార్యదర్శి నందిగామ కృష్ణ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన మహాసభలో సదానంద్ మాట్లాడుతూ సమాజంలో మనిషి, పుట్టుక, పరిణామం, మార్పులతో పాటు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ కళ్ళకు కట్టినట్లుగా చూపించే అద్భుత ఆయుధం వంటి సాధనం ప్రజా కళలు అన్నారు. పనితో పాటే పాట పుట్టిందని ప్రజల కష్టాలను కడగండ్లను అత్యంత తేలికైన సరళమైన భాష ప్రదర్శనల ద్వారా నిత్యం చైతన్యవంతం చేసేవి ప్రజా కళలే అన్నారు.నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజా సంపదను కార్పొరేట్ శక్తులు, పెట్టుబడిదారులకు దోచిపెడుతూ రాజకీయ పబ్బం గడుపుతున్నారన్నారు. పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న అసమర్థ విధానాలను కళారూపాల ద్వారా ప్రదర్శిస్తూ ప్రజలను నిత్యం చైతన్యవంతం చేయడంలో ప్రజానాట్యమండలి అగ్రభాగాన నిలిచిందన్నారు. అంతటి ప్రాధాన్యత కలిగి నప్రజా కళలను ప్రతి ఒక్కరూ బతికించుకోవడం ద్వారానే బతుకు భద్రంగా ఉంటుందన్నారు. రాబోయే రోజులలో ప్రభుత్వ అసమర్ధ పాలనపై ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో కళారూపాలను రూపొందించి ప్రజలను చైతన్యవంతం చేస్తూ మిలిటెంట్ ఉద్యమాలకు ప్రజా కళలు మరోమారు ప్రేరణగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ మహాసభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేవీ రామిరెడ్డి, ప్రజానాట్యమండలి పాలేరు డివిజన్ ఇన్చార్జి నండ్ర ప్రసాద్ ప్రసంగించారు. అనంతరం, ప్రజానాట్య మండలి నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా గాదె వెంకటేశ్వర్లు, కాల్వ కోటేశ్వరరావులతో పాటు మరో 15 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రజానాట్య మండలి సీనియర్ కళాకారులు నూతలపాటి అప్పారావుని ఆయన చేసిన సేవలకు గుర్తుగా పూలమాలలు, శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ మహాసభలో ప్రజానాట్య మండలి నేలకొండపల్లి మండల ఇన్చార్జులు కట్టెకోల వెంకటేశ్వర్లు, దండా సూర్యనారాయణ, జిల్లా నాయకురాలు భూక్య జ్యోతి, ఎన్. సుగుణ, బోయిన పద్మ, సరస్వతి, టిడిపి రామయ్య, తీగల భాగ్యమ్మ, భూక్య సరోజిని, పొట్టపింజర ఏసోబు, గిరిజన సంఘం జిల్లా నాయకులు భూక్య కృష్ణ, సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, తేజవత్ గోవిందరావు, కొరదల సీతారాములు, పోతనబోయిన పెరుమాళ్ళు, సామల మల్లికార్జునరావు, పెద్దపాక మల్లేశ్వరరావు, నాగేశ్వరరావు, బొడ్డు బాబు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఈఓపై కబ్జాకోర్లు దాడి

**స్పృహతప్పిన మహిళా అధికారి**

**హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు**

**దేవాలయ భూముల్ని కాపాడే యత్నంలో ఘర్షణ**

**పురుషోత్తపట్నంలో తీవ్ర ఉద్రిక్తత**

**హైకోర్టు ఆదేశాలు బుట్టదాఖలు**

**ఆంధ్రా ప్రభుత్వం తక్షణం స్పందించాలని భక్తుల డిమాండ్**

**దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ దిగ్భ్రాంతి**





**భద్రాచలం/ప్రభాతవార్త**

సీతారామచంద్రమూర్తి ఆస్తుల్ని కాపాడే ప్రయత్నంలో భద్రాచల దేవస్థాన ఈఓ రమాదేవి దాడికి గురయ్యారు. మంగళవారం సాయంత్రం ఎటపాక మండలం పురుషోత్తపట్నంలో ఈ దుర్ఘటన జరిగింది. కబ్జాకోర్లు కొందరు ఆమెపై దౌర్జన్యానికి పాల్పడగా స్పృహకోల్పోయారు. హుటాహుటిన అక్కడున్న సిబ్బంది ఈఓని భద్రాచలంలోని కిమ్స్ ప్రయివేట్ వైద్యశాలకు తరలించగా వైద్యులు చికిత్స అందిస్తున్నారు. జరిగిన సంఘటనను గురించి తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ కిమ్స్ వైద్యశాలకు చేరుకుని కార్యనిర్వహణాధికారి రమాదేవిని పరామర్శించి వైద్యులతో ఈఓ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఈ సంఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేటట్లు ఉన్నతాధికారులతో మాట్లాడుతానని తెలియజేశారు. దేవుడి భూముల్ని కాపాడటానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్న మహిళా అధికారి పట్ల ఇలాంటి అనాగరిక పవర్తన పట్ల భక్తజనమంతా ముక్తకంఠంతో నిరసన వ్యక్తం చేస్తున్నది.

**అసలేం జరిగింది**

ఆంధ్రప్రదేశ్ లోని ఎటపాక మండలం పురుషోత్తపట్నంలో ఈ సంఘటన జరిగిందని ఇందాకే చెప్పుకున్నాం. రాష్ట్రవిభజనకు ముందు ఈ ప్రాంతం ఖమ్మం జిల్లాలో ఉండేది. తదనంతరం ఇది ఎపిలో కలిసింది. ఈ గ్రామ పరిధిలో శ్రీసీతారామచంద్రమూర్తి ఆలయానికి చెందిన 889.50 ఎకరాల భూమి ఉన్నది. కాగా ఇందులో చాలాకాలంగా అనేకమంది దురాక్రమణలకు పాల్పడి అక్రమంగా నిర్మాణాలు సయితం సాగించడం మితిమీరిపోగా., రాష్ట్రీయ వానర సేన రిట్‌పిటిషన్(పిల్) నెంబర్: 169/2022 (రిట్‌పిటిషన్ 4533/2022కూడా) తో తెలంగాణా హైకోర్టుముందు ఈ సమస్యను పెట్టి, తక్షణం దురాక్రమణల తొలగింపు కోరుతూ, రాష్ట్ర ప్రభుత్వ కీలక శాఖలను పార్టీలుగా చేర్చడం జరిగింది. ప్రధాన న్యాయమూర్తి గౌరవ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా ధర్మాసనం దీనిపై 27.11.2022 తేదీన తీర్పు చెప్పింది. ఈతేదీనుంచి కేవలం రెండు మాసాల్లో ఆక్రమణలను తొలగించి దేవుడి భూముల్ని కాపాడాలని ఆదేశించారు. అయినా స్వార్థపరుల ఆగడాలు ఆగడం లేదు. దురాక్రమణలు తగ్గకపోగా పెచ్చుమీరిపోయాయి. రాష్ట్ర విభజనలో ఈ ప్రాంతం ఎపిలోకి వెళ్ళిపోవడంతో., అక్కడి పోలీస్ ఇతర యంత్రాంగం భద్రాచల రామాలయ ఈఓ రమాదేవి కృషికి కలిసిరావడంలేదనే విమర్శలున్నాయి. ఈరోజున అదే జరిగింది. రామాలయానికి చెందిన భూముల్లో కొందరు అక్రమంగా శాశ్వత కట్టడాలు సాగిస్తున్న విషయాన్ని తెలుసుకుని తన సిబ్బందితో ఆమె సంఘటనా స్థలానికి వెళ్ళి ప్రతిఘటించగా, మహిళ అని కూడా చూడకుండా ఇలా దాడికి తెగబడ్డారు. తెలంగాణా నుంచి మా రాష్ట్రానికి ఎలా వస్తారంటూ తెంపరితనాన్ని ప్రదర్శిస్తున్నా అక్కడి పోలీస్ పట్టించుకోవడంలేదనే ఆవేదన వ్యక్తమవుతున్నది. ఈ సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా ప్రకంపనలు రేపింది.

**మంత్రి కొండా సురేఖ దిగ్భ్రాంతి**



రాష్ట్ర దేవాదయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇలాటి సంఘటనలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. అదే సమయంలో వేములవాడ రాజరాజేశ్వరీ అమ్మవారి ఆలయ ఉద్యోగుల సంఘం ఈ సంఘటనపై తీవ్ర నిరసన వ్యక్తం చేసింది.

రాష్ట్రాలేవైనా అందరికీ భగవంతుడొక్కడే అయినప్పుడు ఆ రాష్ట్ర అధికార యంత్రాంగం కూడా ఆలయ భూముల పరిరక్షణకు సహకరించాలని, ఇలాంటి దురాగతాలను తాము సహించమని హెచ్చరించారు.

ఆలయ అధ్యక్షులు కూరగాయల శ్రీనివాస్, ఎఈఓలు పర్యవేక్షకులు, ఇంజనీరింగ్ సిబ్బంది, వేదపండితులు సంయుక్తంగా దీనిపై ఖండన ఇచ్చారు. అదేవిధంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఉద్యోగుల సంఘం కూడా స్పందించింది. ప్రధాన దేవాలయ జెఎసి ఛైర్మెన్ రమేష్‌బాబు, ఎఈఓలు పర్యవేక్షకులు, అర్చకులు, సిబ్బంది ఇతర మినిస్టీరియల్ స్టాఫ్ ఈ సంఘటన పట్ల విస్మయాన్ని వ్యక్తపరిచారు. బాధ్యులపై తక్షణం చర్యలు తీసుకోవాలని ఆంధ్రా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సార్వత్రిక సమ్మెతో కేంద్రం దిగిరావాలి

**సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపుతున్నాం**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



**కొత్తగూడెం, జులై8 ప్రభాతవార్త :**

కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ దేశ సహజ వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను తక్కట్టుపెడుతున్న కేంద్రం తీరుకు నిరసనగా బుధవారం నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెతో కేంద్రం దిగి రావాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక ఖిశేషగిరిభవన్‌ఖిలో అయన మీడియాతో మాట్లాడారు. మోడీ ప్రభుత్వం కార్మికులు, రైతులు, సామాన్య ప్రజల హక్కులపై దాడికి పాల్పడోతోందని, ప్రజా స్వామ్య, రాజ్యంగ హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. కేంద్రం తీసుకువస్తున్న సంస్కరణలు, చట్టాలు దోపిడీ వర్గాలకు మేలుచేసే విధంగా ఉన్నాయని, కార్మికులు, ప్రజలకోసం కాకుండా కార్పొరేట్ సంస్థలకోసమే పనిచేస్తున్నదని ఆరోపించారు. పోరాటాలు, ప్రాణత్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను, హక్కులను యాజమాన్యాలకు అనుకూలంగా మార్చేందుకు కేంద్రం కుట్రచేస్తోందని, విమర్శించారు. ధరలను నియంత్రించడంలో కేంద్రం విఫలం చెందడంతో పేద, సామాన్య ప్రజలు రెండుపూటలా తినలేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. సమ్మె విజయవంతంకోసం జిల్లా వ్యాపితంగా సిపిఐ శ్రేణులు, అనుబంధ కార్మిక, ప్రజాసంఘాలు కృషిచేయాలని పిలుపునిచ్చారు. అన్నివర్గాల ప్రజలను ఇబ్బందులపాలు చేస్తున్న కేంద్రానికి సార్వత్రిక సమ్మె గుణపాఠం కావాలని, సంఘటిత, అసంఘటిత కార్మికులు, ఉద్యోగులు సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని, ప్రజలు, వ్యాపారవర్గాలు సమ్మెకు సహకరించాలని సాబీర్ పాషా కోరారు.



## వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్**

**కొత్తగూడెం లీగల్ జూలై 8 ప్రభాతవార్త:**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ మంగళవారం పడమటి నర్సాపురం లోని అశ్రమ గర్ల్స్ హైస్కూల్, పోస్టుమెట్రిక్ గిరిజన బాలికల వసతిగృహం మరియు వేపలగడ్డ లో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారంను అందిచడంతో పాటు నాణ్యమైన విద్య మరియు మెరుగైన సదుపాయాలు కల్పించాలని వార్డెన్స్ కు ఆదేశించారు. ఈ సందర్భంగ వసతి గృహం లోని తరగతి గదులు, కిచెన్ రూం, స్టోర్ రూమ్ లను న్యాయమూర్తి పరిశీలించారు. హాస్టల్ పరిసరాల పట్ల ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సౌచాలయాలు శుభ్రం గా ఉంచుకోవాలని హాస్టల్ ప్రిన్సిపాల్ మరియు వార్డెన్ ను ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహర మెనూ ను పరిశీలించి పరిశీలించారు.

## నేటి నుండి ప్రారంభమయ్యే మెగా ఆధార్ క్యాంపును సద్వినియోగం పరుచుకోవాలి

**మెగా ఆధార్ క్యాంప్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి**

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కొత్తగూడెం జూలై 8 ప్రభాతవార్త:**

ఆధార్ కార్డులో అవసరమైన వివరాల సవరణలు చేసుకునేందుకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న మేగా ఆధార్ క్యాంపును సద్వినియోగపరుచుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు . జూలై 9 మరియు 10 తేదీల్లో కలెక్టర్ కార్యాలయం లో ఈ క్యాంపులు నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఆధార్ క్యాంపులకు విచ్చేసే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల సందేహాలు మరియు ఆధార్ కార్డుల సవరణకు తగిన సిబ్బందిని అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. కావున ప్రజలు ఆధార్ కార్డులో తప్పులున్న వారు, కొత్త సమాచారం జత చేయాలనుకునే వారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ ఆధార్ క్యాంపులో పలు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు . వాటిలో పేరు మార్పు లేదా సవరణ, పుట్టిన తేది సవరణ, లింగం మార్పు, చిరునామా సవరణ, మొబైల్ నంబర్ అప్డేట్, ఫోటో అప్డేట్, బయోమెట్రిక్ అప్డేట్, తల్లిదండ్రుల పేర్లను జోడించడం వంటి సేవలు ఉన్నాయి అని తెలిపారు . ప్రత్యేకంగా 5 మరియు 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు బయోమెట్రిక్ వివరాలు తప్పనిసరిగా నవీకరించాల్సి ఉంటుందన్నారు. అలాగే 05 ఏళ్ల పిల్లల ఆధార్‌లో తల్లిదండ్రుల పేర్లను జతచేసే అవకాశం కూడా ఈ క్యాంపులో కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కొన్ని వివరాలు ఆన్‌లైన్ ద్వారా అప్డేట్ చేయవచ్చు, మరికొన్ని మాత్రం ఆధార్ సేవా కేంద్రం నుంచే చేయాల్సి ఉంటుందని, ఉదాహరణకు, చిరునామా మార్పు ఆన్‌లైన్‌లో సాధ్యపడుతుంది కానీ మొబైల్ నంబర్ లేదా పుట్టిన తేది సవరణ వంటి సేవలు కేవలం ఆధార్ సేవా కేంద్రాల్లోనే చేయాలి. కొన్ని సవరణలకు జీవితంలో ఒక్కసారే అవకాశం ఉంటుందని అయన స్పష్టం చేశారు. రాష్ట్రస్థాయి బృందం ఈ కేంద్రంలో అందుబాటులో ఉన్నందున దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఆధార్ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని కలెక్టర్ తెలిపారు. కావున ఆధార్ డేటాలో ఏవైనా సవరణలు చేయించుకోవాలనుకుంటున్న జిల్లావాసులు తప్పక ఈ మేగా ఆధార్ క్యాంపులను సందర్శించాలని, నవీకరణకు లేదా సవరణకు అవసరమైన పత్రాలను తీసుకువచ్చి తమ వివరాలను నవీకరణ చేసుకోవాలని కలెక్టర్ కోరారు.